# మన జనప్రగతి

తెలుగు దినపత్రిక

నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

సంపుటి : 6 సంచిక : 156 పేజీలు : 8 వెల : రూ.2/- గురువారం 02 జూలై 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool





## ఆధునిక సాంకేతికతను
# అందిపుచ్చుకోవాలి

- ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకెళ్లాలి
- కేంద్రీయ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి పిలుపు

**అనంతపురం,మన జనప్రగతి జూలై 01:** ఏఐ, డేటా సైన్స్ వంటి సాంకేతికతలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ వర్సిటీ తొలి స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేసి ప్రసంగించారు. ఎన్నో కలలతో వర్సిటీలోకి విద్యార్థులు అడుగు పెడతారు. భవిష్యత్తు కోసం నూతనోత్సాహంతో విద్యార్థులు తయారవుతారు. వర్సిటీలో కష్టపడినట్లే భవిష్యత్తులోనూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని సూచించారు. సమాజంలో మీవంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మిగతా2లో...

## రాష్ట్రాభివృద్ధితో తెలుగువారిని అందలం ఎక్కించటమే
# కూటమి లక్ష్యం

- రాష్ట్రంలో ప్రజాభీష్టం ప్రకారమే కూటమి ప్రజా ప్రభుత్వ పాలన
- పాదుపులో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శం
- నేరస్థులకు వంతపాడే రాజకీయ పార్టీలు మనకెందుకు..?
- సైకో సహకారంతోనే గొడ్డలి పార్టీ నేతల మాటలు, చేతలు
- మావిగన్ అన్న వ్యక్తులు రాజధానికి రౌడీల్లా దండయాత్రలు
- పున్నపువారిపల్లెలో పేదలసేవలో కార్యక్రమంలో చంద్రబాబు



**నెల్లూరు,మన జనప్రగతి జూలై 01:** రాష్ట్రాభివృద్ధితో పాటు తెలుగువారిని అందలం ఎక్కించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం పున్నపువారి పాలెంలో బుధవారం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... 'ప్రజలు చూపిస్తున్న అభిమానంతో పడుతున్న కష్టాన్ని మర్చిపోతున్నాం. గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చి మిగతా2లో...



## ఆప్యాయంగా పలకరిస్తూ
# పెన్షన్లు అందచేత

- పేదలకు పెన్షన్ల పంపిణీ చేసిన హోంమంత్రి అనిత

**అనకాపల్లి,మన జనప్రగతి జూలై 01:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో లబ్ధిదారులకు మంత్రులు, అధికారులు పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు. ఇందులో మిగతా2లో...

## ప్రకృతితో కూడిన
# అభివృద్ధే శాశ్వతం

- కాంక్రీట్ జంగిల్ మధ్య 'గ్రీన్ లంగ్స్'గా నగర వనాలు
- రూ. 36 కోట్ల వ్యయంతో 18 నగర వనాల అభివృద్ధి
- వినోదం, ఆరోగ్యం ఒకే చోట ఉండేలా ప్రత్యేక సౌకర్యాలు
- రాష్ట్ర వ్యాప్తంగా 18 నగర వనాలను వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్



**అమరావతి, మన జనప్రగతి జూలై 01:** 'ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ప్రకృతితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుంది' అని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ మిగతా2లో...



## న్యాయవాదులకు అండగా ప్రొటెక్షన్ యాక్ట్: లోకేశ్

**అమరావతి,మన జనప్రగతి జూలై 01:** రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేకంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో 'యువగళం' హామీ అమలు దిశగా మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు మిగతా2లో...

## ఎపిలో చట్టాలకు
# చెల్లుచీటీ

- గతంలో అభివృద్ధిపై చర్చ జరిగేది
- బాబు పాలనలో రెడ్‌బుక్ లాకప్ మరణలపై చర్చ
- ప్రశ్నించే వారి గొంతులు నొక్కుతున్న ప్రభుత్వం
- సాయికృష్ణను హింసించి హత్య చేసి, మాయం చేసినా దిక్కేది
- మీడియా సమావేశంలో ప్రభుత్వంపై మండిపడ్డ వైఎస్ జగన్



**అమరావతి, మన జనప్రగతి జూలై 01:** ఆంధ్రప్రదేశ్‌లో చట్టవ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. గతంలో రాష్ట్ర అభివృద్ధిపై చర్చ జరిగేదని, ఇప్పుడు మాత్రం రెడ్‌బుక్ రాజ్యాంగం, పోలీస్ స్టేషన్లలో జరుగుతున్న లాకప్ మరణాలపై చర్చ జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వాన్ని మిగతా2లో...



## రైతులపై జగన్‌కు
# చిత్తశుద్ధి లేదు

- మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, మన జనప్రగతి జూలై 01:-** మాజీ ముఖ్యమంత్రి జగన్ రైతుల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, అధికారంలో ఉన్న ఐదేళ్లలో రైతులకు చేసిందేమీ లేక ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, పొగాకు కొనుగోలు, ఈ-పంట నమోదు, ఇన్‌పుట్ సబ్సిడీ, అన్నదాత మిగతా2లో...

## పరిపాలన చేతగాక
# తుగ్లక్ నిర్ణయాలు

- అమరావతిని కాదని మావిగన్ పేరుతో డ్రామాలు
- జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్



**కాకినాడ,మన జనప్రగతి జూలై 01:** అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పేరిట మూడుముక్కలాట ఆడిన జగన్ ఇప్పుడు 'మావిగన్' పేరిట కొత్త నాటకానికి తెరలేపడం హాస్యాస్పదమని ఏపీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజధాని మార్పు, 2029 ఎన్నికలపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాజధాని ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం, భవిష్యత్తు. నాడు అసెంబ్లీలో అమరావతికి జైకొట్టి, సీఎం అయ్యాక మూడు ముక్కలాట ఆడారు. ఇప్పుడు 'మావిగన్' అంటూ కొత్త ప్రతిపాదన తెరపైకి తెస్తున్నారు. అసలు మీ మాట మీద మీకు నమ్మకముందా జగన్? రాజధాని అంటే మీ ఇంట్లో క్యాలెండర్ కాదు.. ఇష్టం వచ్చినట్టు మార్చడానికి. రాజధాని రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. అది స్థిరంగా ఉంటేనే పెట్టుబడులు, మిగతా2లో...

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
02 - 07 - 2026

# రాష్ట్రాభివృద్ధితో తెలుగువారిని అందలం ఎక్కించటమే కూటమి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నెరవేర్చాం. సైదాపురం, కలవాయి మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపాం. ప్రజల అభీష్టం ప్రకారమే పరిపాలన జరగాలి. పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా అశాస్త్రీయంగా జరిగినల్లాల విభజనను సవరించాం. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగు నింపాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాం. సామాజిక బాధ్యతగానే ప్రతీ నెలా 1వ తేదీన కనీస అవసరాలు తీర్చుకోలేని ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్దాప్య, వితంతు, దివ్యాంగులు సహా 28 కేటగిరీల లబ్దిదారులకు పెన్షన్లు అందిస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నాం. ఇప్పటి వరకూ రూ.68,598 కోట్ల మేర పెన్షన్ల కింద కూటమి ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతీ నెలా 62.20 లక్షల మందికి రూ.2,712 కోట్లు పెన్షన్లకు చెల్లిస్తున్నాం.' అని సీఎం అన్నారు. గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయటంతో పాటు వ్యవస్థలను గాడిలో పెట్టామని, సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నామని అన్నారు. 'గత పాలకులు ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారు... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. రెండేళ్ల లోనే అన్ని పనులూ చేసేశామని మేం చెప్పటం లేదు. కానీ శుభారంభం చేశాం. గత అవినీతి పాలనను మార్చి రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన తీసుకువచ్చాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను అందిస్తూ ప్రజల చేతిలోకి పౌర సేవలను తీసుకువచ్చాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించగలుగుతున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో లాంటి వివిధ పథకాలను అమలు చేశాం. పేదల జీవన ప్రమాణాలు పెంచి వారికి అండగా నిలవాలనేది కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. సంపన్నులైన 10 శాతం మంది అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆర్థిక అసమానతలు తొలగించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు నా జీవితాన్ని అంకితం చేశాను. లక్ష మందికి పైగా మార్గదర్శులు, 10 లక్షలకు మందికి పైగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తున్నారు. మహిళలను పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా తయారు చేసేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంటప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు కూడా డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. 'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. అభివృద్దిలో సంపద సృష్టిలో నెల్లూరు జిల్లా దేశంలోనే అగ్రగామి జిల్లాగా మారుతుంది. రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ వస్తున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ లక్ష కోట్లతో రిఫైనరీ పెడుతోంది. ఇఫ్కో కిసాన్ సెజ్ లో కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే గూడూరు ప్రాంతంలో 27 మెగా పరిశ్రమలు వచ్చాయి. మెగా ఫర్నిచర్ పార్కు కూడా ఏర్పాటు కాబోతోంది. మన రాష్ట్రంలోనే ఉన్న శ్రీసిటీ దేశ పారిశ్రామిక ప్రాంతాలకు ఆదర్శం. గత పాలకుల వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడులు పారిపోయాయి. ఇప్పుడు కూటమిపై నమ్మకంతో పెట్టుబడి దారులు తిరిగి వస్తున్నారు. జాతీయ రహదారి కారిడార్లు, 4 లేన్ రైల్వే ట్రాక్ కూడా మన ప్రాంతం నుంచి వెళ్లేలా ప్రాజెక్టులు వస్తున్నాయి. అన్ని పోర్టులకూ రైల్వే లైన్లను అనుసంధానించి ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ కేంద్రంగా తయారు చేస్తాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. 'సాగునీటికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. 36 ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసేలా కేలండర్ విడుదల చేశాం. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.24 వేల కోట్లు ఖర్చు చేశాం. ఈ ప్రాంతానికి అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు ఇస్తాం. ఇంకా రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్ ఉండగానే గత పాలకుడు ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేశారు. డ్రామాల రాయుడికి నాటకాలు అడటమే పని. రూ.900 కోట్లు పునరావాసానికి నిధులు విడుదల చేస్తున్నాం. ఇప్పటికే నిర్వాసితులకు రూ.300 కోట్లు చెల్లింపులు చేశాం. త్వరలోనే మిగతా మొత్తాన్ని కూడా చెల్లిస్తాం. రూ.2,500 కోట్లతో వెలిగొండ మొదటి దశను పూర్తి చేసి ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప తదితర జిల్లాలకు నీళ్లిస్తాం. ఎల్ నినో ప్రభావం ప్రపంచ దేశాలపై తీవ్రంగా ఉంది. వర్షాలు బాగా తగ్గాయి. గత ఏడాది పడిన వర్షాలకు గోదావరి, కృష్ణా నదులు పొంగి పొర్లాయి. ఆ సమయంలోనే రిజర్వాయర్లను నింపాం. ఈ ఏడాది ఇప్పటికీ నదుల్లో ప్రవాహాలు రాలేదు. అయినా ప్రాజెక్టుల్లో 65 శాతం మేర నిల్వలు ఉన్నాయి. అందుకే భూమినే జలాశయంగా మార్చుకునేలా జల ధార లాంటి కార్యక్రమాలు చేపట్టాం. నదుల అనుసంధానం చేసేలా ప్రణాళికలు కూడా చేపట్టాలని ఆలోచన చేస్తున్నాం. గోదావరి-కావేరి నదుల అనుసంధానం చేస్తే దిగువ రాష్ట్రాలకూ నీరు ఇచ్చే పరిస్థితి ఉంటుంది' అని సీఎం అన్నారు.

# ప్రకృతితో కూడిన అభివృద్ధే శాశ్వతం

(మొదటి పేజీ తరువాయి)

శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదని, మనం కాపాడిన ప్రకృతి అయి ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కొత్తగా అభివృద్ధి చేసిన 18 నగర వనాలు, ఎకో పార్కులు, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ప్రాజెక్టులను బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. వర్చువల్ గా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి అనగాని సత్యప్రసాద్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నగరాలు, పట్టణాలు శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ నగర వనాలు పట్టణాలకు గ్రీన్ లంగ్స్ లాగా పని చేస్తూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. కేంద్ర ప్రభుత్వ 'నగర వన యోజన' నిధులతో పాటు స్థానిక నిధులను సమకూర్చుకుంటూ రూ. 36 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రాజెక్టును సిద్ధం చేశాం. ఒక్కో నగర వనాన్ని సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో, రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించాం. కొడూరు, కైలాసగిరి, మదనపల్లెలలో ప్రత్యేకంగా ఎర్రచందనం పరిరక్షణ పార్కులను ఏర్పాటు చేశాం. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయ జ్ఞానాన్ని చాటి చెప్పేలా, జీవవైవిధ్య పరిరక్షణే ధ్యేయంగా నక్షత్ర వనాలు, రాశి వనాలను అభివృద్ధి చేశాం. ఈ పార్కులు కేవలం పచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లాసానికి కేంద్రాలుగా నిలవనున్నాయి. ఇందులో పక్షుల ఆవాసాలు, బోటింగ్, కయాకింగ్ (చిన్న పడవలు నడపడం), ట్రెకింగ్ పాయింట్లు, యోగా కేంద్రాలు, ఓపెన్ జిమ్‌లు వంటి ఎన్నో ప్రత్యేక ఆకర్షణలను అందుబాటులోకి తీసుకొచ్చాం. కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఆధునిక నగరాలలో, అలసిన మనుషులకు ఈ నగర వనాలు ప్రకృతిలోని ప్రశాంతతను పరిచయం చేస్తాయి. ఇవి కేవలం నేటి అవసరాల కోసమే కాదు, రాబోయే తరాల కోసం మనం అందిస్తున్న పచ్చని వారసత్వం. ప్రతి ఒక్కరూ వీటిని కాపాడుకుంటూ, మరింత పచ్చని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి' అని పిలుపు నిచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ "నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న నగర వనాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించాను. పచ్చదనం, ప్రశాంతతో పాటు ఏర్పాటు చేసిన అత్యాధునిక వసతులు కుటుంబంతో కలిసి సమయం గడపడానికి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. నగర వనానికి సమీపంలోనే ఉన్న గుట్టను, దానిపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఈ పార్కుతో అనుసంధానం చేస్తే బాగుంటుంది. పార్కును, గుట్టను కలిపి ట్రెకింగ్ పాయింట్ గా అభివృద్ధి చేస్తే, అది నగరవాసులకు ఒక సరికొత్త ఆధ్యాత్మిక, సాహస పర్యాటక అనుభూతిని అందిస్తుంద"న్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి, గౌతు శిరీష, డా. బి.వి.జయనాగేశ్వర రెడ్డి, డా.పార్థసారథి, మహమ్మద్ షాజహాన్ బాషా, అటవీ పర్యావరణశాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లిఖార్జునరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, ఐ.టి. అడ్వైజర్ పి. నాగేశ్వరరావు, డి.సి.ఎఫ్. ఎ.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో చట్టాలకు చెల్లుచీటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించిన వారి గొంతులు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని విభేదించే స్వరాలను అణచివేస్తున్నారని జగన్ ఆరోపించారు. విజయవాడ సాయికృష్ణ కేసు, క్రాంతికుమార్ ఆత్మహత్య, కర్నూలు గంగమ్మ ఘటన వంటి సంఘటనలు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. సాయికృష్ణ కేసును ప్రస్తావిస్తూ, కస్టడీలో ఒక వ్యక్తిని హింసించి హత్య చేసి, ఆధారాలను మాయం చేశారని ఆరోపించారు. కుటుంబ సభ్యులకు కనీసం అస్థికలు కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ ఘటనపై దేశవ్యా ప్తంగా ఆందోళన వ్యక్తమైన తర్వాత ప్రభుత్వం వైఖరి మార్చుకుందని, తొలుత బాధితుడిని రౌడీషీటర్‌గా చిత్రీకరించి, తర్వాత కుటుంబాన్ని పిలిచి న్యాయం చేస్తామని చెప్పడం విరుద్ధ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం అమలు కావడం లేదని, బాధితులకు మద్దతు తెలిపిన వారిపైనా విమర్శలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ చర్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ సాయికృష్ణ కేసులో పోలీసు ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులను మాత్రమే బాధ్యులుగా చూపిస్తూ అసలు విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. సాయికృష్ణ రిమాండ్ రిపోర్ట్‌ను పరిశీలిస్తే పై అధికారులను ఎలా కాపాడుతున్నారో స్పష్టంగా అర్థమవుతుందని ఆయన అన్నారు. సాయికృష్ణను మార్కాపురం నుంచి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి కృష్ణలంక పోలీసులకు అప్పగించారని, దీనికి సంబంధించిన అక్‌నాలెడ్జ్‌మెంట్ కూడా ఉందని జగన్ పేర్కొన్నారు. సాయికృష్ణ తల్లి, బంధువులు సీపీ, డీజీపీకి ఫిర్యాదులు చేసినా స్పందించలేదని, రాష్ట్రంలో వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలిపోయాయని ఆరోపించా రు. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ విషయంలోనూ అనేక సందేహాలు ఉన్నాయని జగన్ అన్నారు. ఒక రిమాండ్ రిపోర్ట్‌లో నెల రోజుల ఫుటేజ్ లేదని, మరో రిపోర్ట్‌లో 18 నెలల ఫుటేజ్ అందుబాటులో లేదని పేర్కొనడం అనుమానాలకు తావిస్తోందన్నారు. క్లౌడ్ సర్వర్లలో డేటా అందుబాటులో ఉన్నప్పటికీ దానిని ఎందుకు సేకరించలేదని, కాల్ రికార్డులు ఎందుకు పరిశీలిం చలేదని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించిన జగన్, సాయికృష్ణ కేసుతో పాటు ఇతర ఘటనల్లోనూ పూర్తి స్థాయిలో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థ, చట్ట అమలుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

# సాయకృష్ణ లాకప్ డెత్ కేసు

## - మరో ఇద్దరు కానిస్టేబుళ్లకు 14రోజుల రిమాండ్

**విజయవాడ,మన జనప్రగతి జూలై 01** సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో మరో ఇద్దరు పోలీసులను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. కేసులో నిందితులుగా ఉన్న కానిస్టేబుళ్లు బాబురావు, సాంబయ్యలను అదుపులోకి తీసుకున్న అధికారులు.. వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం జిల్లా కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా కోర్టుకు సిట్ అధికారులు.. రిమాండ్ రిపోర్ట్‌ను సమర్పించారు. ఇద్దరు కానిస్టేబుళ్లకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. వారిని అవనిగడ్డ జైలుకు తరలించాలంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. 'బాబురావు, సాంబయ్య సాక్ష్యాలను మాయం చేయడంలో కీలకంగా వ్యవహరించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్లోని సీసీటీవీ హార్డ్ డిస్క్‌లను మార్చేశారు. వేరే హార్డ్ డిస్క్‌లను అమర్చి సాక్ష్యాలను ధ్వంసం చేశారు. సాయికృష్ణ మృతదేహం ఎక్కడుందో ఇప్పటికీ తెలియలేదు. అరెస్ట్ అయిన నిందితులు విచారణకు సహకరించడం లేదు. దర్యాప్తును పక్కదారి పట్టిస్తున్నారు. పోలీసులు కావడంతో సాక్ష్యాలను ప్రభావతం చేసే అవకాశం ఉంది' అంటూ రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ అధికారులు పేర్కొన్నారు.




# ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వికసిత్ భారత్ నిర్మాణంలో విద్యార్థుల ప్రాత ముఖ్యమైంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం అని పేర్కొన్నారు.ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. వేల మంది విద్యార్థులున్నా.. తొలి బ్యాచ్‌కు ఒక గుర్తింపు ఉంటుందన్నారు. పతకాలు సాధించిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తు కలల సాకారానికి ఇదో వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తి దాయకమన్నారు.

# ఆప్యాయంగా పలకరింస్తూ పెన్షన్లు అందచేత

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో పాత పెద్దిరెడ్డి వారి వీధిలో హోం మంత్రి అనిత పెన్షన్లను పంపిణీ చేశారు. వర్షంలో కూడా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాయకరావుపేట వార్డుల్లో పర్యటించిన అనిత.. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మామిడిపండ్లు అమ్మే పైడమ్మతో హోం మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. ఆపై ఆమె వద్ద పండ్లను కొనుగోలు చేశారు. పాయకరావుపేటలో రోడ్డుపక్కన టిఫిన్ షాపు నిర్వాహకురాలిని పలకరించారు. అక్కడే స్థానిక నాయకులతో కలిసి అనిత గారెలు తిన్నారు. అనంతరం పాయకరావుపేటలో నూతన భవనాన్ని హోం మంత్రి అనిత ప్రారంభించారు.

# న్యాయవాదులకు అండగా ప్రొటెక్షన్ యాక్ట్: లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని న్యాయవాదుల ప్రతినిధులు మంత్రిను కలిసి విజ్ఞప్తి చేశారు. చట్టం రూపకల్పన, అమలు విధానంపై మంత్రి ఫరూక్‌తో లోకేశ్ చర్చించినట్లు సమాచారం.

# రైతులపై జగన్‌కు చిత్తశుద్ధి లేదు

(మొదటి పేజీ తరువాయి)

సుఖీభవ, పంట బీమా, ఆక్వా రంగం, తోతాపురి మామిడి కొనుగోలు, ఎరువుల పంపిణీ, డ్రిప్ ఇరిగేషన్ వంటి అన్ని రంగాల్లో గత ప్రభుత్వ లోపాలను సరిదిద్దుతూ రైతులకు మేలు చేసే చర్యలు చేపట్టిందన్నారు.పొగాకు కొనుగోలు కోసం రూ.273 కోట్లకు పైగా ఖర్చు చేశామని, ఈ-పంట నమోదులో గణనీయమైన పురోగతి సాధించామని, పంట నష్టాలకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.

అలాగే అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేల సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.పంట బీమా బకాయిల చెల్లింపు, ఆక్వా రైతులకు ఊరట, తోతాపురి మామిడి రైతులకు మద్దతు, రైతులకు సకాలంలో ఎరువుల సరఫరా, డ్రిప్ ఇరిగేషన్ బలోపేతం వంటి చర్యలతో ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తోందన్నారు.అసత్య ప్రచారాలతో రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని జగన్‌కు సూచించిన మంత్రి అచ్చెన్నాయుడు, తన ఐదేళ్ల పాలనలో రైతులకు జరిగిన అన్యాయంపై ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# పరిపాలన చేతగాక తుగ్లక్ నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

యువతకు ఉద్యోగాలు వస్తాయి. పదే పదే రాజధానిని మార్చడమంటే పునాదులు తవ్విన ఇంటిని కూల్చేసి.. ప్రతి ఐదేళ్లకూ కొత్త చోట పునాది వేయడంలాంటి తుగ్లక్ చర్య. ఇన్నాళ్లూ న్యాయస్థానాలు తిరస్కరించినా.. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు అమరావతి వైపు స్పష్టమైన తీర్పు ఇచ్చినా ఇంకా అదే పాత పాట పాడుతుండటం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే. పరిపాలన చేతకాక, అభివృద్ధి శూన్యమై.. విపక్షంలోకి వచ్చాక కూడా పదే పదే 'రాజధాని' మంత్రాన్ని జపించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. మీ తుగ్లక్ నిర్ణయాలతో వెనక్కి వెళ్లిన పెట్టుబడిదారులను ఇప్పుడు కూటమి ప్రభుత్వం మళ్లీ రప్పిస్తోంది. ప్రజలు ఐదేళ్లపాటు విపక్షంలో కూర్చోమని తీర్పు ఇస్తే.. బాధ్యతగల ప్రతిపక్షంగా ఉండటం మానేసి అప్పుడే 2029 ఎన్నికల యావలో బతుకుతున్నారు. ముందు ప్రజల్లో పోయిన నమ్మకాన్ని సంపాదించుకోండి. ఆ తర్వాత ఎన్నికల మాటచూద్దాం. కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందిస్తుంటే.. అప్పుడే రాజకీయాలు చేయడం మీ అజ్ఞానానికి నిదర్శనం. అధికారం పోయినా మీ అహంకారం పోలేదు. మీరు ఏ అజెండాతో ముందుకెళ్లినా మీ జెండా పీకేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇకనైనా మీ మొండి వైఖరి మార్చుకోవాలి' అని జగన్‌కు కందుల దుర్గేష్ హితవు పలికారు.

# సాయికృష్ణ ఘటనలో వెంటనే చర్యలు

**• విషయం దృష్టికి రాగానే సిఐని సస్పెండ్ చేశాం • గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లతో రెచ్చిపోతున్న వైసిపి • వైకాపా తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు**

**నెల్లూరు,మన జనప్రగతి జూలై 01** విజయవాడలో యువకుడి అదృశ్యం ఘటన నా దృష్టికి వస్తూనే సీఐను సస్పెండ్ చేశాం, చర్యలకు ఆదేశించాం అని సిఎం చంద్రబాబు అన్నారు. కానీ వైసీపీ నాయకులు కులాల మధ్య వివాదాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులతో విష ప్రచారం చేస్తున్నారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లతో ఆ పార్టీ నేతలు రెచ్చి పోతున్నారు. హోం మంత్రి అనిత మేకప్ పై ఆ పార్టీ నేతలు అసహ్యంగా, అవమానకరంగా మాట్లాడారు. మహిళా కమిషన్ ఈ అంశంపై గట్టిగా ప్రశ్నించినా ఆ పార్టీ నేతలు తమ వ్యాఖ్యల్ని సమర్థించుకుంటున్నారు. జగన్ సహకారం లేకపోతే ఆయన వెంట ఉన్న నేతలు విచ్చలవిడిగా మాట్లాడే పరిస్థితి ఉండదని అన్నారు. మా పార్టీలో ఈ తరహా మాట్లాడిన వారిని పార్టీ నుంచి బయటకు పంపించాం. మేం యజ్ఞంలా అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నేతలు రాక్షసుల్లా దానికి ఆటంకం కలిగిస్తున్నారు. నేరాలు చేసే పార్టీ, నేరస్తులను కాపాడే పార్టీ, నేరస్తులతో రాజకీయాలు చేసే పార్టీని ఇప్పుడే చూస్తున్నాం. అర్హత లేని వారిని అందలం ఎక్కిస్తే రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సమస్యలు వస్తాయి. ఇలాంటి వ్యక్తులను జైల్లో పెట్టాలంటే ఒక్క నిముషం పని కానీ మేం ప్రతీ కార రాజకీయాలు చేయటం లేదు. మా దృష్టి అంతా రాష్ట్రం అభివృద్ధి కావాలని, తెలుగు వారిని అందలం ఎక్కించాలనే. రాష్ట్రంలో రౌడీయిజం చేయాలన్నదే వైసీపీ నేతల ఆలోచన. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్ అనే సంకల్పం ప్రజలు చేయాలని కోరుతున్నాను. ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్ అన్నదే మన నినాదం కావాలి. అప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుంది. నేరస్తులకు వంతపాడటం, నేరాలు చేయటం రాజకీయ పార్టీలకు తగదు. ఇలాంటి పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గొడ్డలి పార్టీ తీవ్రవాదుల తరహాలో అందరినీ భయాందోళనలకు గురి చేస్తోంది. రోజుకో ఫేక్ న్యూస్, రోజుకో విన్యాసంతో గొడ్డలి పార్టీ కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది. గొడ్డలి పార్టీ రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చింది. మేం అధికారంలోకి వచ్చాక ఈగల్ టాస్క్ ఫోర్సు ద్వారా నియంత్రించాం. గత పాలకులు ప్రజల్ని బంధించి, భయపెట్టి మరీ సమావేశాలు పెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చాకే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. రాష్ట్ర ప్రజలందరికీ అవసరమైన రాజధాని అమరావతి గొడ్డలి పార్టీకి అవసరం లేదు. అందుకే ఇంకా రాజధానిపై కుట్రలను కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పుడు వేగంగా పనులు జరుగుతుంటే సహించలేకపోతున్నారు. గత పాలకుడు తీసుకున్న అస్తవ్యస్త నిర్ణయాలతో రాష్ట్రానికి రాజధానే లేకుండా పోయింది. మూడు రాజధానుల పేరిట గందరగోళ పరిచారు. ఎవరైనా పొరుగు రాష్ట్రాలకు వెళ్తే ఏపీకి మూడు రాజధానులా అని హేళనకు గురయ్యారు. పార్లమెంటులో శాశ్వత రాజధాని చట్టం చేస్తుంటే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలు పెట్టారు. అమరావతి పరిరక్షణ కోసం అంటూ రౌడీలతో ఇప్పుడు దండయాత్ర చేస్తున్నారు. నిలకడలేని వ్యక్తులు రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారు.

మనజనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
02 - 07 - 2026

# సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి

**• జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**



**కర్నూలు బ్యూరో గోనెగండ్ల మన జనప్రగతి జూలై 01:**-సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం గోనెగండ్ల మండలం హెచ్.కైరవాడి గ్రామంలోని సచివాలయం -1, 2 ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి పరిధిలో ఉండే ఆయా శాఖల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎంలు వారి పరిధిలో ఉండే మహిళలు గర్భం దాల్చినట్లు నిర్ధారణ అయిన వెంటనే రిజిస్ట్రేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం గురించి క్రమం తప్పకుండా మానిటర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో తీవ్రమైన తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలు ఎంతమంది ఉన్నారు, మితమైన తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలు ఎంతమంది ఉన్నారని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హెచ్.కైరవాడి గ్రామంలో లైవ్ స్టాక్ లోన్లు ఇప్పించేందుకు ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులను బ్యాంక్ కు పంపించారని, అందులో ఎన్ని ఆమోదించారని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సెక్నొరైటెడ్ సెమెన్ ఎంత చేశారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ లే ఔట్ లో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని కలెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫార్మ్స్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ, డిజిటైజేషన్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందని కలెక్టర్ విఆర్ఓ ని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ 100 శాతం పూర్తయిందా అని కలెక్టర్ వెల్ఫేర్ అసిస్టెంట్ ను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి నిర్మాణాన్ని ఎవరూ అడ్డుకోలేరు: మంత్రి సవిత



**పెనుకొండ,మన జనప్రగతి జూలై 01:** అమరావతి రాజధాని నిర్మాణాన్ని ఎవరూ అడ్డుకోలేరని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సీమాంధ్రుల కలల రాజధానిని పూర్తి చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు.పెనుకొండలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాజధాని అంశంపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తరచూ తన వైఖరిని మార్చుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంమంత్రి అనితపై వైసీపీ నేత చేసిన వ్యాఖ్యలను మంత్రి ఖండిస్తూ, మహిళలను అవమానించే వారిని ప్రజలు క్షమించరని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులు, మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జులై 01:**-లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో కొత్తపేట రామాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు వైద్యులకు హెచ్ఎం లయన్ కె నాగ ముని రెడ్డి మరియు లయన్ ఎస్ రామాంజనేయరెడ్డి అధ్యక్షతన ఘన సన్మాన కార్యక్రమం జరిగినది అనంతరం డాక్టర్ భయ్యా రెడ్డి మరియు డాక్టర్ లయన్ ఎం మహేశ్వర్ రాజు మాట్లాడుతూ సమాజంలో డాక్టర్లు అవసరం చాలా ఎక్కువగా ఉన్నదని ఇలాంటి సమయంలో డాక్టర్లు చాలా ఓపికగా వైద్య సేవలు అందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని తెలియజేశారు. ప్రజలు కూడా ఓపిగ్గా వైద్య సేవలు చేసే విధంగా సహకరించాలని అన్నారు అనంతరం లయన్ డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మా క్లబ్ ద్వారా గత ఆరు సంవత్సరాలుగా స్కూల్ పిల్లలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అలాగే రాబోయే రోజుల్లో కూడా మా వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించి పిల్లలకి ఇబ్బందులు లేకుండా చూడగలమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ లయన్ పి.నారాయణ రెడ్డి డాక్టర్ శ్రీనివాసరావు డాక్టర్ భార్గవి డాక్టర్ భరత్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి మాజీ అధ్యక్షులు లయన్ మెగా శ్యామ్ కార్యదర్శి లయన్ కే శ్రీనివాసులు లయన్ వి నారాయణరెడ్డి లయన్ బి.ప్రకాష్ రెడ్డి లయన్ కె.సుందరాజనాయుడు లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు స్కూలు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం: పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 01:**-ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాణదాన్యత ఇస్తానని, అసాంఘిక కార్యక్రమాల అణిచివేతలో ప్రజలు తమ వంతు సహకారాలు అందించాలని,సమస్యల పరిష్కారానికి ప్రజల ఎప్పటికీ అందుబాటులో ఉంటానని పులివెందుల అర్బన్ సిఐ శ్రీరామ్ అన్నారు.బుధవారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ లో వివిధ సమస్యల పై ఆయనను ప్రజలు కలిసి వారి సమస్యలను ఆయనకు విన్నవించారు.ఈ సందర్భంగా ప్రజలకు భరోసా కల్పిస్తూ న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ముందు ఉండడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణ పోలీసుల బాధ్యత అని వాటి చేదించడంలోఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన అన్నారు.అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలను అణిచివేయడానికి బాధ్యత గల పౌరులు ప్రజలు పోలీసులకు సహకర రించాలన్నారు.ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరుగుతూ ఉంటే వెంటనే సమాచారాన్ని పోలీసులు అందజేయాలన్నారు.అలా అందజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

**జిల్లాలో జూలై నెలలో 2,34,లక్షల మందికి రూ.102.98 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 01:**-లబ్ధిదారుల ముంగిటకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందచేస్తూ, జూలై మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 34 వేల 252 మంది లబ్దిదారులకు రూ. 102.98 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక మహాత్మా నగర్ లోని ఇందిరమ్మ కట్ట వద్ద రాముడు,రాధమ్మ, అయ్యన్న, విజయ్ కుమార్ లకు వైకల్య పెన్షన్, మరెన్న, మునిస్వాములకు వృద్ధాప్య పెన్షన్ లను కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులకు పెన్షన్ లను పంపిణీ చేస్తూ వారితో ఆత్మీయంగా మాట్లాడుతూ ఇంట్లో వారు ఎలా చూసుకుంటున్నారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా



అని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ఎప్పటి నుండి వస్తుంది,వచ్చిన పెన్షన్ ను దేని కోసం వినియోగించుకుంటున్నారని కలెక్టర్ పెన్షన్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి అందిస్తున్నారా,అని కలెక్టర్ ఆరా తీశారు. పెన్షన్ లను లబ్ధిదారులకు అందచేయడంలో తొలిరోజే 100 శాతం పెన్షన్ పంపిణీ చేయాలని, ఒకటీ, అరా మిగిలిపోతే రెండో రోజు కల్లా పూర్తిస్థాయిలో పింఛన్ల పంపిణీ పూర్తి కావాలని కలెక్టర్ డిఆర్డిఎ పిడి ని ఆదేశించారు.**ఓటరు జాబితా డిజిటైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టండి.**స్థానిక మహాత్మా నగర్ లోని ఇందిరమ్మ కట్ట సమీపంలోని 59 పోలింగ్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న డిజిటైజేషన్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిఎల్ఓ ట్యాబ్ లో ఎన్యూమరేషన్ ఫార్మ్స్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ, డిజిటైజేషన్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందని పరిశీలించారు. డిజిటైజేషన్ ప్రక్రియ బాగానే జరుగుతోందని, ఈ ప్రక్రియలో మరింత పురోగతి సాధించి త్వరితగతిన డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను కొనుగోలు చేయాలని బలవంతపెడితే కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి.

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 01:**-రైతులు యూరియా, డీఏపీ ఎరువులతో పాటు లింక్ ఎరువులను కొనుగోలు చేయాలని బలవంతపెడితే కఠిన చర్యలు తప్పవు అని, లింక్ సేల్స్‌కు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఫెర్టిలైజర్ షాప్ డీలర్ ను ఆదేశించారు. బుధవారం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో రాజ్యలక్ష్మి పెస్టిసైడ్ మరియు ఫర్టిలైజర్స్ షాప్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏపీఐఎంఎస్ యాప్ ద్వారా రైతుల వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించి, అనంతరం రైతులకు యూరియా, డి ఏ పి ఎరువులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి పెస్టిసైడ్ & ఫర్టిలైజర్స్ షాప్ లో యూరియా, డిఏపి కొనుగోలు చేయడానికి వచ్చిన రైతుల వివరాలను ఏపీఐఎంఎస్ యాప్ ద్వారా ఏ విధంగా నమోదు చేస్తున్నారని కలెక్టర్ పరిశీలించారు. వెంకటేశ్వర రెడ్డి అనే రైతు ఆధార్ కార్డు నెంబర్ ను యాప్ లో ఎంట్రీ చేసి అతనికి పొలానికి అవసరమైన 8 యూరియా బ్యాగ్ లను, 5 డిఏపి బ్యాగ్ లను కలెక్టర్ రైతుకు అందజేసారు.




రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని కలెక్టర్ విత్తన షాపు డీలర్ ను ఆదేశించారు. రైతులు తమ పంట అవసరాలకు అనుగుణంగా అవసరమైన ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలని, యూరియాతో పాటు ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రోత్సహించినా, బలవంతపరిచినా ఫిర్యాదు టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ ను షాప్ లో డిస్ప్లే చేయాలని కలెక్టర్ షాప్ డీలర్ ను ఆదేశించారు. ఫర్టిలైజర్ షాప్ దగ్గర ఉన్న రైతులతో మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని సాధ్యమైనంత మేర తగ్గించి, ప్రకృతి వ్యవసాయం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను పాటించాలని కలెక్టర్ రైతులను కోరారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రసాయన ఎరువుల వినియోగాన్ని శాస్త్రీయ పద్ధతిలో నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అధికంగా యూరియా వినియోగించడం వల్ల మట్టి ఆరోగ్యం దెబ్బతింటుందని, భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాలంటే యూరియా వినియోగాన్ని క్రమంగా తగ్గించడం అవసరమని కలెక్టర్ రైతులకు సూచించారు. పంటల్లో రసాయన మందుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయం చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అవసరమైతే ఇక్కడ ఉండే రైతులను ప్రకృతి వ్యవసాయం చేసి మంచి దిగుబడి సాధించిన రైతుల వద్దకు తీసుకొని వెళ్లి అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మల రామానాయుడుతో బీటెక్ రవి భేటీ

**పులివెందుల అభివృద్ధిపై చర్చ**

**స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేసినా,పులివెందులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది**

**పులివెందుల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి**

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 01:** పులివెందుల నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల సాధనే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి స్పష్టం చేశారు.అమరావతి సచివాలయంలోని జలవనరుల శాఖ మంత్రి కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడును బీటెక్ రవి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీలో తుంగభద్ర ప్రాజెక్టు హై లెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వెంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నియోజకవర్గంలో సాగునీరు,తాగునీటి ఎద్దడిని నివారించేందుకు,జలవనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పులివెందులపై ప్రత్యేక దృష్టి సారించాలని,సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.నాయకుల వినతులపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం,ప్రాంతీయ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. పులివెందుల నియోజకవర్గంలోని నీటి సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు త్వరితగతిన తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.బీటెక్ రవిమంత్రితో భేటీ అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే పులివెందుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసినప్పటికీ,కూటమి ప్రభుత్వం ఇక్కడి ప్రజలకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం మేము నిరంతరం కృషి చేస్తాం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవరెడ్డి పాల్గొన్నారు.






# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ గడువు నెల రోజుల పాటు పొడిగించాలి

**• కడప అసెంబ్లీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బండి జకరయ్య**

**కడప మన జనప్రగతి జూలై 01:**-దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గడువును కనీసం ఒక నెల రోజుల పాటు పొడిగించాలని భారత ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ కోరుతున్నట్లు కడప అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బండి జకరయ్య తెలిపారు.బుధవారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో



ఓటర్లు తమ వివరాలను ధృవీకరించుకునేందుకు తగిన సమయం లభించడం లేదన్నారు. అనేక ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు ఇప్పటికీ ప్రతి ఇంటికీ దరఖాస్తు ఫారాల పంపిణీ పూర్తి చేయలేదని, దీంతో వేలాది మంది ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, పరిపాలనా లోపాల కారణంగా ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు తగిన అవగాహన కల్పించి, అవసరమైన పత్రాలు సమర్పించేందుకు తగిన గడువు ఇవ్వడం ఎన్నికల సంఘం బాధ్యత అని అన్నారు.ప్రజాస్వామ్య స్ఫూర్తిని పరిరక్షించే దిశగా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ గడువును వెంటనే కనీసం నెల రోజుల పాటు పొడిగించాలని, ప్రతి ఇంటికీ దరఖాస్తు ఫారాలు చేరేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా ఎన్నికల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని బండి జకరయ్య డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో అబ్దుల్ సత్తార్, షేక్ కమాల్ బాషా, షామీర్ హుస్సేన్, శీలం గంగయ్య, జాబీర్ అలీ, అబూ తల్హా, కె. దినకర్, పఠాన్ అబీద్ ఖాన్, ఆసిఫ్ అలీ ఖాన్, టి.సి. రాయుడు తదితరులు పాల్గొన్నారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా పంతు | అభివృద్ధి మా లక్ష్యం



## కడపలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప మన జనప్రగతి జూలై 01:-** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి బుధవారం కడప నగర పరిధిలోని మరియాపురం1, మరియాపురం2, ఏపీహెచ్‌బీ కాలనీ1, ఏపీహెచ్‌బీ కాలనీ2 స్వర్ణ వార్డు సచివాలయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎల్‌వోలు నిర్వహిస్తున్న కుటుంబ సభ్యుల ఓటరు వివరాల నమోదు, దరఖాస్తు ఫారాల పూరణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా,పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.నగర కమిషనర్ హెచ్.ఎస్.భావన, కడప ఆర్డీఓ మురళి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి,రమేష్ కుమార్ రెడ్డి



**గాలివీడు మన జనప్రగతి జూలై 01:-**రాయచోటిలో నిర్వహించిన గాలివీడు మండలం గోరంచెరువు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సత్యారెడ్డి కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిశ్చితార్థం చేసుకున్న వధూవరులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా,ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం సత్యారెడ్డి కుటుంబ సభ్యులను కలిసి అభినందనలు తెలియజేసి, వేడుకలో పాల్గొన్న బంధుమిత్రులతో ఆప్యాయంగా ముచ్చటించారు.

## గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

### బీఎల్ఓలకు తహసీల్దార్ విజయ్ కుమార్ ఆదేశాలు



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 01:-**ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మండల తహసీల్దార్ విజయ్ కుమార్ బీఎల్ఓలను ఆదేశించారు. మండలంలోని గొల్లపల్లి, మంగ్లవారిపల్లె, మాచుపల్లి గ్రామాల్లో బుధవారం ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాలు అందజేసి, వాటిని ఈ నెల 14వ తేదీలోపు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లిన ఓటర్ల బంధువుల వివరాలను కూడా సేకరించాలని తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీలో వెనుకబాటు ఉందని, పనితీరు మెరుగుపరుచుకోవాలని బీఎల్ఓలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీఎల్ఓలు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష మహిమ కనబరుస్తున్న కాశీ వరాహి అమ్మవారు

**కాకినాడ మన జనప్రగతి జూలై 01:-**కాశీ వారాహి అమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహానికి చెమట రూపంలో నీటి బిందువులు కనబడడంతో భక్తులు తండోపతండాలుగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ..అమ్మవారి విగ్రహానికి రెండవసారి ఈ విధంగా నీటి బిందువులు కనిపించడం జరిగిందని అమ్మవారి మహిమ వల్ల అమ్మవారిని దర్శించుకున్న ప్రతి భక్తునికి వారి కోరిన కోరికలు తీర్చిన కొంగుబంగారమై రోజురోజుకి భక్తుల కోలహాలతో మరింత దే దివ్యమానంగా అమ్మవారి ఆలయ ప్రాముఖ్యత మరింతగా పెరుగుతుందని అన్నారు. ఆలయ పౌండర్ చిక్కాల దొరబాబు మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకున్న ప్రతిభక్తునికి వారి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై వీరాజీలుతోందని అమ్మవారి సేవలో తరించడం తన పూర్వజన్మ సుకృతం అని అన్నారు.

## జూలై 3న వైఎస్ఆర్ కడప జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక



**కడప మన జనప్రగతి జూలై 01:-**జూలై 3 వతేదీ శుక్రవారం ఒకరోజు పర్యటనలో భాగంగా స్థానిక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వై ఎస్ ఆర్ కడప జిల్లా కు విచ్చేయన్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూలై 03 జిల్లా పర్యటనలో భాగంగా...జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లి,జె ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎల్ ప్లాంట్ సైట్ లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు ఉ.10.30 గం.లకు చేరుకుంటారు. అనంతరంఉ.10.40గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి ఉ.10.45 గం.లకు కన్య తీర్థం బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సుందరేశ్వర స్వామి దేవస్థానం ను దర్శించుకొని తిరిగి ఉ.10:55 కు స్టీల్ ప్లాంట్ కు చేరుకుంటారు... ఉ.11:05 గంటలకు జె ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎల్ హెవీ సెక్షన్ మిల్ కాంక్రీటు ఫ్లోరింగ్ కార్యక్రమం లో పాల్గొంటారు. ఉ.11:10 నుండి మ.01:35 గంటల వరకు జె ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎల్ ప్లాంట్ సైట్ ను సందర్శించి ఎక్స్పీరియన్స్ జోన్ సందర్శన ,తదుపరి జె ఎస్ డబ్ల్యూ రాయలసీమ లిమిటెడ్ ప్రాజెక్టు నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరణ తో పాటు 400 మెగావాట్ల సోలార్ ప్లాంట్, ఇండస్ట్రియల్ పార్క్ నకు సంబంధించిన శిలాఫలకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆవిష్కరిస్తారు .అనంతరం మ.2.10 గం.లకు జె ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ఎల్ ప్లాంట్ సైట్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా బయలుదేరి కుప్పంకు వెళ్లనున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఐఆర్-2026లో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి,మన జనప్రగతి జూలై 01:-** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామంలో ఇంటింటి సర్వేను ఆకస్మికంగా పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు.జూన్ 15 నుంచి జూలై 14 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, ఓటర్లు వాటిని బీఎల్ఓలకు, బీఎల్ఏల ద్వారా లేదా ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వం సూచించిన గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పిస్తే పరిశీలించి అర్హుల పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చుతామని చెప్పారు.మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారు, ద్వంద్వ ఓటర్లు వంటి అనర్హుల పేర్లను తొలగించి, కొత్త ఓటర్లను నమోదు చేయడం, నివాసం మారిన వారి ఓటును బదిలీ చేయడం ఈ కార్యక్రమంలో భాగమని వివరించారు. ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండాలని, రెండు చోట్ల ఓటు నమోదు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.సెప్టెంబర్ నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని, పారదర్శకంగా, కచ్చితత్వంతో ఓటర్ల జాబితా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.అవసరమైతే దీన్ని ఇంకా 5-6 వాక్యాల సంక్షిప్త వార్తగా కూడా తయారు చేసి పంపగలను.

## కడప జిల్లాలో గొర్రెల దొంగల అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

- రూ.5.20 లక్షల నగదు, విలాసవంతమైన వాహనాలు స్వాధీనం
- ప్రధాన నిందితుడు పరారీ..గాలింపు కొనసాగిస్తున్న పోలీసులు



**ప్రొద్దుటూరు మన జనప్రగతి జూలై 01:**వైఎస్సార్ కడప జిల్లాలో వరుసగా నమోదైన గొర్రెలు, పొట్టేళ్ల దొంగతనాల కేసులను పోలీసులు ఛేదించి అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.5.20 లక్షల నగదు, మహీంద్రా ఎక్స్‌యూవీ-500 కారు, బొలెరో వాహనం, బజాజ్ పల్సర్ ఎన్ఎస్-400 మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ప్రొద్దుటూరు ఏఎస్పీ యు. విభూకృష్ణ తెలిపారు.రాజుపాలెం పోలీస్ స్టేషన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేవరకొండ రమేష్ నాయకత్వంలోని ముఠా రాజుపాలెం, ప్రొద్దుటూరు, యర్రగుంట్ల ప్రాంతాల్లోని గొర్రెల షెడ్లను లక్ష్యంగా చేసుకుని రాత్రివేళల్లో జీవాలను అపహరించి వివిధ సంతల్లో విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. నేరాల ద్వారా వచ్చిన సొమ్మును విలాసవంతమైన జీవనశైలికి వినియోగిస్తున్నట్లు కూడా విచారణలో వెల్లడైందని చెప్పారు.ఈ ముఠా వెంగలాయపల్లె, రామచంద్రపురం, గోపవరం, అరకటవేముల, పోట్లదుర్తి గ్రామాల్లో మొత్తం 66 గొర్రెలు, పొట్టేళ్లను దొంగిలించినట్లు గుర్తించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందం సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా దృశ్యాలు, విశ్వసనీయ సమాచారంతో నిందితులను గుర్తించి విడతల వారీగా అరెస్టు చేసినట్లు చెప్పారు.జూన్ 12, 15 తేదీల్లో ఐదుగురిని, జూలై 1న మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని, కొందరిపై కర్నూలు జిల్లాలోనూ దొంగతనం కేసులు నమోదై ఉన్నాయని వెల్లడించారు. నిందితుల నుంచి రూ.5.20 లక్షల నగదు, రెండు వాహనాలు, ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు దేవరకొండ రమేష్ పరారీలో ఉన్నాడని, అతడి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని ఏఎస్పీ తెలిపారు. అలాగే ఇతర జిల్లాల్లో నమోదైన జీవాల దొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాల్లోనూ నిందితుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## ప్రతి ఇంటా చిరునవ్వు..ప్రతి కుటుంబానికి భరోసా..ఇదే తెలుగుదేశం ప్రభుత్వం..!



**గాలివీడు మన జనప్రగతి జులై 01:** గాలివీడు మండలం,గోరాన్ చెరువు గ్రామంలోని కరిమిరెడ్డిగారిపల్లి & పెద్దపల్లిలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి వెంకట శివారెడ్డి చేతులు మీదుగా నాయకులు,కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అనే లక్ష్యంతో,ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నెలా ఇంటి వద్దకే గౌరవప్రదంగా పెన్షన్లు అందిస్తూ లక్షలాది కుటుంబాలకు అండగా నిలుస్తోంది అని తెలిపారు. రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమర్థ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మరొక్కసారి గుర్తు చేశారు.ప్రతి గ్రామానికి అభివృద్ధి..ప్రతి కుటుంబానికి సంక్షేమం...అనే లక్ష్యంతో ఆయన నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదమే మా బలం, ప్రజల సేవే మా ధ్యేయం, తెలుగుదేశం పార్టీతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు.

## చెర్లోపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని పరిశీలించిన కలెక్టర్



**తిరుపతి, మన జనప్రగతి జూలై 01:-** తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేసి, ప్రతి నెలా సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,61,738 మంది లబ్ధిదారులకు సుమారు రూ.113.35 కోట్ల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దే అందజేస్తున్నామని పేర్కొన్నారు.లబ్ధిదారులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులు, ఇతర సమస్యలను తెలుసుకున్న కలెక్టర్, సమస్యలు ఉంటే సచివాలయ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్ వలి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్



**ఓబులవారిపల్లె,మన జనప్రగతి జూలై 01:-** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ముక్కావారిపల్లి గ్రామంలో జూలై 2న నిర్వహించనున్న వికసిత్ భారత్‌గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్ పథకం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు రాష్ట్ర మంత్రులు హాజరుకానున్నట్లు తెలిపారు.సుమారు 25 వేల మందికి పైగా ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, భోజనం, భద్రత, ట్రాఫిక్, ప్రోటోకాల్ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఉత్తమ పనులను ప్రతిబింబించే ప్రత్యేక ప్రదర్శనను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ప్రజలు ట్రాఫిక్, భద్రతా సూచనలను పాటిస్తూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## పేదల ఇంటికే చేరిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

### చెన్నమరాజుపల్లెలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పంపిణీ



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి జూలై 01:-**ప్రొద్దుటూరు మండలం పరిధిలోని చెన్నమరాజుపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేపట్టారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్లను అందజేస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర లబ్ధిదారులకు ప్రతి నెలా పెన్షన్లు ఇంటి వద్దకే అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం



**రేణిగుంట మన జనప్రగతి జూలై 01:-** తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ, స్టాంపులు & రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఘన స్వాగతం లభించింది.జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీఓ బానుప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భానుప్రకాష్, మురళీమోహన్‌తో పాటు శాప్ చైర్మన్ రవి నాయుడు, మాజీ మంత్రి పనబాక లక్ష్మి, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్స్ చైర్‌పర్సన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

## కమ్మవారిపల్లెలో మంచూరు పుట్టినరోజు వేడుకలు

● ఘనంగా నిర్వహించిన చెరుకూరి రవి కుమార్



**పోరుమామిళ్ల మన జనప్రగతి జూలై 01:-**ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలను బద్వేల్ నియోజకవర్గం టీడీపీ యువనేత చెరుకూరి రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం కమ్మవారిపల్లి టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంచూరు సూర్యనారాయణరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, ఆయన ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భైరవ ప్రసాద్, కలవకూరి నడిపి వెంకట సుబ్బయ్య, కలవకూరి వెంకట సుబ్బయ్య, చెరుకూరి చంద్రాయుడు, మొగల్ రంతుల్లా శ్రీరాములు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్నా నదిలో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు: ఎస్.ఐ హారిక హెచ్చరిక



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 01:-**అక్టోబర్ నెల వరకు నదుల నుంచి ఇసుక తరలింపుపై ఉన్న నిషేధాన్ని తప్పనిసరిగా పాటించాలని ఎస్సై హారిక తెలిపారు. సిద్ధవటం పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు పెన్నా పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిద్ధవటం మండలంలోని జ్యోతి,ఆకుల వీధి,గాండ్లపాలెం,వంతాటిపల్లి,ఎస్. రాజంపేట, లింగంపల్లి,మాచుపల్లి,కడపాయపల్లి, మూలపల్లి,సిద్ధవటం బ్రిడ్జి,జంగాలపల్లె, వెలుగుపల్లి తదితర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.అనుమతులు ఉన్న ఇసుక డంపింగ్ ప్రాంతాల నుంచే ఇసుక తరలించుకోవాలని సూచించారు. రాత్రివేళ పెన్నా పరివాహక ప్రాంతాల్లో పోలీస్ బృందాలతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అర్హులు అనర్హుల జాబితాలపై గ్రామస్థుల సమక్షంలో గ్రామ సభలు



**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 01:-**బొమ్మనహాల్ మండల పరిధిలోని బొమ్మనహాల్, హారేసముద్రం, కురువల్లి,సిద్ధరాంపురం, బొల్ల నగుడ్డం,బండూరు, సింగన హళ్లి,గోనెహాల్, గోవింద వాడ,ఉంతకల్లు గ్రామాల్లో మండల హౌసింగ్ ఏఈ వాసంతి అధ్వర్యంలో ఆవాస్ ప్లస్ (పిఎంఏవై-జి) 2024 సర్వేకు సంబంధించిన గ్రామ సభలు నిర్వహించారు,ఈ సందర్భంగా ఏఈ వాసంతి మాట్లాడుతూ.. సర్వేలో నమోదైన వారి అర్హులు, అనర్హుల జాబితాలను గ్రామ ప్రజల సమక్షంలో చదివి వినిపించారు,అదేవిదంగా బొమ్మనహాల్ లో139 మందిలో 133 మంది, బండూరులో 181 మందిలో 177 మంది, బొల్లనగుడ్డంలో 141 మందిలో 129 మంది, హారేసముద్రంలో 55 మందిలో 50 మంది,కురువల్లిలో 78 మందిలో 73 మంది, సింగనహళ్లి, గోనెహాల్‌లో 105 మందిలో 102 మంది, గోవిందవాడలో 194 మందిలో 186 మంది,ఉంతకల్లులో 144 మందిలో 139 మందిని అర్హులుగా గుర్తించినట్లు గ్రామ సభలో హౌసింగ్ ఏఈ వాసంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ మల్లేన్న, పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మొహమ్మద్ హుస్సేన్ వివిధ గ్రామలలో పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## ౯౦ శాతం ప్రొఫెసర్లు ఉన్న విశ్వవిద్యాలయం వైవియూ

● ఒకేసారి 50 మందికి ప్రొఫెసర్లుగా పదోన్నతి ● హోదా తోపాటు బాధ్యతలు కీలకం ● పదోన్నతులు పొందిన ఆచార్యులకు వీసీ ప్రశంసలు ● వైవీయూ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**కడప మన జనప్రగతి జులై 01:-**రాష్ట్రంలో 90 శాతం ప్రొఫెసర్లు ఉన్న విశ్వవిద్యాలయం యోగి వేమన విశ్వవిద్యాలయం. ఇక నుంచి అందరి దృష్టి మనవైపే ఉంటుంది. మన బోధన,పరిశోధన,పరిపాలన,పరిశ్రమ, ఫలితాలు ఆదర్శంగా ఉండేలా శ్రమిద్దామని నూతన ఆచార్యులకు యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ దిశానిర్దేశం చేశారు. ప్రొఫెసర్ నుంచి సీనియర్ ప్రొఫెసర్లుగా ఆరుగురు, అసోసియేట్ ప్రొఫెసర్ నుంచి ప్రొఫెసర్లుగా 50 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి ప్రొఫెసర్ గా ఒకరు, అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి 11 నుంచి 12వ స్థాయి కి ముగ్గురు సిఏఎస్ ద్వారా పదోన్నతులను అందుకున్నారు. వీరందరినీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ తొలుత అభినందించారు. ఈ సందర్భంగా బుధవారం తన చాంబర్లో వారితో సమావేశమయ్యారు.ఈ సంతోష గడియలు విశ్వవిద్యాలయ ప్రగతికి నాంది కావాలని ఆకాంక్షించారు. హోదా తో పాటు అందరిపై భాద్యతలు పెరుగుతాయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బోధనలో అధునాతన విధానాలను అమలు చేయాలని సూచించారు.విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లందరూ మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్స్ (ఎంవొవొసిఎస్) ప్రారంభించాల్సి ఉందని స్పష్టం చేశారు. నాణ్యమైన పరిశోధన పత్రాలు స్కోపస్, క్యూ1, క్యూ2, క్యూ3 జర్నల్స్ లో పబ్లిష్ చేయాలన్నారు.విద్యార్థుల ప్రవేశాలను పెంచే దిశగా సమిష్టి కృషి జరగాలన్నారు. అకడమిక్ గా, పరిశోధనల పరంగా వై.వి.యు మోడల్ గా నిలపాలని ఆకాంక్షించారు. సి ఏ ఎస్ పదోన్నతులు కల్పించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కుల సచివులు ఆచార్య పద్మ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పదోన్నతి పొందిన ప్రొఫెసర్ లు పాల్గొన్నారు.


## గొర్రెల దొంగల ముఠా అరెస్ట్

● రూ.5.20 లక్షల నగదు, రెండు వాహనాలు స్వాధీనం



**కడప, మన జనప్రగతి జూలై 01:-** వైఎస్సార్ కడప జిల్లా రాజుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న పొట్టేళ్లు, గొర్రెల దొంగతనాల కేసులను పోలీసులు ఛేదించారు. ఈ కేసుల్లో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి, దొంగిలించిన గొర్రెల విక్రయం ద్వారా వచ్చినట్లు భావిస్తున్న రూ.5.20 లక్షల నగదు, నేరాలకు ఉపయోగించిన మహీంద్రా ఖుఎ500 కారు, బొలెరో వాహనం, బజాజ్ పల్సర్ NS400 మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో ప్రధాన నిందితుడు దేవరకొండ రమేష్ పరారీలో ఉన్నాడు.పోలీసుల వివరాల ప్రకారం, నిందితులు రాజుపాలెం, ప్రొద్దుటూరు, యర్రగుంట్ల తదితర ప్రాంతాల్లో రాత్రి వేళ గొర్రెల షెడ్లలోకి ప్రవేశించి పొట్టేళ్లు, గొర్రెలను దొంగిలించి వాహనాల్లో తరలించి సంతల్లో విక్రయిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. విచారణలో నిందితులు నేరాలను అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. గ్రామాల్లో వరుస దొంగతనాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రొద్దుటూరు ఏఎస్పీ యు. విభూ కృష్ణ ఆదేశాలతో సీఐ ఎం. నాగభూషణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీ, విశ్వసనీయ సమాచారంతో నిందితులను గుర్తించి దశలవారీగా అరెస్ట్ చేశారు.పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోందని, ఇతర జిల్లాల్లో కూడా వీరికి సంబంధం ఉన్న దొంగతనాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## జలధారతో జలకళ సంతరించుకున్న గుమ్మసముద్రం చెరువు



**మదనపల్లె, మన జనప్రగతి జూలై 01:-** అన్నమయ్య జిల్లాలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో అమలు చేసిన జలధార కార్యక్రమంతో బి.కొత్తకోట మండలంలోని గుమ్మసముద్రం చెరువు పునరుజ్జీవం పొందింది. పూడికతో నిండిపోయి నీటి నిల్వ సామర్థ్యం కోల్పోయిన చెరువును పునరుద్ధరించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం 8.10 మిలియన్ క్యూబిక్ అడుగుల నుంచి 30.05 మిలియన్ క్యూబిక్ అడుగులకు పెరిగిందిఉపాధి హామీ పథకం కింద సరఫరా కాలువలను పునరుద్ధరించడం, రూ.30 లక్షలతో అలుగులు నిర్మించడం వల్ల వర్షపు నీరు నేరుగా చెరువుకు చేరుతోంది. ప్రస్తుతం చెరువు 91 శాతానికి పైగా నిండి 270 ఎకరాల వ్యవసాయ భూమికి ప్రత్యక్ష, పరోక్షంగా సాగునీరు అందిస్తోంది.జలధార కార్యక్రమం ప్రభావంతో భూగర్భ జలాలు పెరగడం, బోర్‌వెల్లు రీచార్జ్ కావడం, రైతుల ఆదాయం పెరగడం వంటి సానుకూల ఫలితాలు కనిపిస్తున్నాయి. ఈ కార్యక్రమం విజయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జలధారను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించింది.

## టీబీ వ్యాధి నిర్మూలనకు విస్తృత చర్యలు

మొదటి రోజు 122 మందికి ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు



**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 01:-**మండల పరిధిలో దర్గాహోన్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో డాక్టర్ రఫియా సుల్తానా, డాక్టర్ ఆయేషా అంజుమ్ ఆధ్వర్యంలో "టీబీ ముక్త భారత్ అభియాన్"కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమం రెండు రోజులలో భాగంగా మొదటి రోజు దర్గాహోన్నూర్,గోవిందవాడ గ్రామాల ప్రజలకు ఉచితంగా ఛాతీ (చెస్ట్ ఎక్స్రే) పరీక్షలు నిర్వహించారు,ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. మొదటి రోజు మొత్తం మీదుగా 122 మందికి ఛాతీ ఎక్స్‌రేలు తీసి, టీబీ వ్యాధి నిర్ధారణ కోసం పరీక్షలకు పంపినట్లు తెలిపారు. అదేవిధంగా 2030 నాటికి భారత్‌ను టీబీ రహిత దేశంగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వైద్యులు తెలిపారు, ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులు ఎక్కువగా వినియోగించే వారు, పరిశ్రమల్లో దుమ్ము,ధూళి మధ్య పనిచేసే వారికి ఈ పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు,గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా టీబీని ముందస్తుగా గుర్తించి చికిత్స అందించవచ్చన్నారు.ఇదే కార్యక్రమం రెండో రోజు గురువారం తారకాపురం గ్రామంలో మొబైల్ ఎక్స్‌రే సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎం.కే. సత్యనారాయణ,టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ అశోక్,ఎంపీహెచ్‌వో ఆర్.లక్ష్మీ నాయక్,హెల్త్ సూపర్వైజర్ జయభారతి, ఏఎన్ఎం మల్లమ్మ,హెల్త్ అసిస్టెంట్ జయరాజు,ల్యాబ్ టెక్నీషియన్ బాలగంగాధర్,ఎంఎల్‌హెచ్‌పీలు హరినాథ్ రెడ్డి,శారదతో పాటు ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

## నేడు లింగాల పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం





**లింగాల మన జనప్రగతి జూలై 01:-** వైయస్సార్ కడప జిల్లా లింగాల మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నూతనంగా నిర్మించిన పోలీస్టేషను గురువారం(2వతేది) సాయంత్రం 4 గంటలకు కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ప్రారంభిస్తున్నట్లు లింగాల ఎస్ఐ డి జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరములుగా ప్రస్తుత నూతన పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న పాత పోలీస్ స్టేషన్లో లింగాల పోలీసులు విధులు నిర్వహిస్తూ ఉండేవారు. వర్షాకాలం వస్తే పాత పోలీస్ స్టేషన్ లో సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. గత కొన్ని సంవత్సరములుగా నిర్మాణం పూర్తయిన నూతన పోలీస్ స్టేషన్ లోకి మారేందుకు భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్ తో పాటు అనేక ఇబ్బందులు కలిగాయి. ఎట్టకేలకు గురువారం సాయంత్రం 4 గంటలకు కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ తో నూతన, ఆధునిక టెక్నాలజీ వున్న లింగాల పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని లింగాల మండల ప్రజలు హర్షం వెలిబుచ్చారు..

## సిద్ధవటంలో జోరుగా ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 01:-**మండలంలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీల్లో లబ్ధిదారులకు పింఛన్లు అందజేసే కార్యక్రమాన్ని టీడీపీ, జనసేన కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు సమన్వయంతో నిర్వహించారు. గ్రామాల్లోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. అందులో భాగంగా బంగారు పేట గ్రామంలో గూండ్ల నాగేంద్ర బాబు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, కూటమి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్లకు చట్టాలపై అవగాహన కల్పించిన వన్‌టౌన్ పోలీసులు



**కడప, మన జనప్రగతి జూలై 01:-** కడప వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎం. తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు చట్టాలపై అవగాహన, కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసులను నేరుగా సంప్రదించాలని సూచించారు. అదే సమయంలో వివాహాలు, శుభకార్యాలు, వ్యాపార ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, బలవంతపు వసూళ్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి గౌరవప్రదమైన జీవితం గడపాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.

## పాపాఘ్ని వంతెన, రహదారి పనులను పరిశీలించిన కలెక్టర్



**పీటీఎం మన జనప్రగతి జూలై 01:-** అన్నమయ్య జిల్లా పీటీఎం మండలంలోని పాపాఘ్ని నదిపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి, బి.కొత్తకోటరంగసముద్రం సి.సి రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం పరిశీలించారు.బూర్లపల్లిటీ.సదుంచెన్నారాయునిపల్లె రహదారిపై రూ.10 కోట్లతో నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ డిసెంబర్ 2026 నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రూ.5.80 కోట్లతో చేపడుతున్న బి.కొత్తకోటరంగసముద్రం సి.సి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

## సహకార వారోత్సవాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం

**రామాపురం మన జనప్రగతి జులై 01:-** సహకార సంఘం వారాతాల్లో భాగంగా సరస్వతిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయ ఆవరణము నందు బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. కోలిమివాండ్లపల్లి పిఎసిఎస్ మరియు సరస్వతి పిల్లల్లి పిఎసిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెడికల్ క్యాంపు నందు స్థానిక రైతులు సంఘ సభ్యులు మరియు గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యాక్రమం నందు సంఘ చైర్పర్సన్లు గాలివీటి సురేంద్రారెడ్డి మరియు . భాస్కరరెడ్డి. నరేంద, నాగరాజు మరియు సహదేవరెడ్డి, చంద్ర శేఖర్ లు మరియు సీనియర్ ఇన్సపెక్టర్ శివప్రసాద్ ముఖ్య కార్యనిర్వహణాధికారి అన్సర్ మరియు ఖాదర్ వలీ సంఘ సిబ్బంది. సభ్యులు మరియు రైతులు నాయుడు వీరారెడ్డి పాల్గొన్నారు.



## డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమం

**సిద్ధవటం మన జనప్రగతి జూలై 01:**-సిద్ధవటం మండలం పొన్నవోలు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కడపయపల్లె గ్రామంలో వైద్యురాలు పి. రంగలక్ష్మి ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యతిరేక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రజలు పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు.డెంగ్యూ దోమలు మంచినీటిలో అభివృద్ధి చెందుతాయని, పగటిపూట మాత్రమే కుడతాయని తెలిపారు.జ్వరం, తీవ్రమైన తలనొప్పి, ఒళ్లునొప్పులు, కళ్ల వెనుక నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సూపర్వైజర్లు మౌలాలి, శారదాదేవి, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య కార్యకర్త ఉమామహేశ్వరి, ఆశా కార్యకర్త ఆరోగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డికి ఘన సన్మానం

**- పార్టీ ఉన్నతకు కష్టపడే ప్రతి కార్యకర్తకి సముచితస్థానం**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జులై 01:**-వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డికి రాయలసీమ ప్రాజెక్టుల పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ సిబ్యాల విజయ భాస్కర్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభ్యున్నత కోసం కష్టపడే పని చేసే ప్రతి కార్యకర్తకి సమచిత స్థానం ఎప్పటికీ ఉంటుందని ఆయన తెలిపారు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ సుఖవాశి శ్యాం కుమార్,జిల్లా టూరిజం డైరెక్టర్ కొత్తిమీర ప్రసాద్,సంబేపల్లి మండలం బూత్ కన్వీనర్ వడ్డే వెంకటరమణారెడ్డి. రాయచోటి పట్టణ అధ్యక్షులు నవాజ్ భాష,రాయచోటి బూత్ కన్వీనర్ ఖలీల్ బేక్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజి,వెంకట్రాంరెడ్డి,జిల్లా శాలివాహన అధ్యక్షులు నాగేంద్ర,మహేష్,పలువురు పాల్గొన్నారు

## మాజీ ఎంపిటిసి రమణ చేసిన సేవలు చిరస్మరణీయం

- భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం మన జనప్రగతి జులై 01:**-రామాపురం మండలం బండపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిగారి పల్లెకు చెందిన మాజీ ఎంపిటిసి రమణ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి బుధవారం వెంకటరెడ్డిగారిపల్లెకు చేరుకుని రమణ భౌతిక కాయానికి నివాళు లర్పించారు.అనంతరం రమణ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..మాజీ ఎంపిటిసి రమణ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మంచి వ్యక్తిత్వం కలిగిన నాయకుడని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారని తెలిపారు. రమణ మృతి పార్టీకి,గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## వేధింపులకు గురైన అంగన్వాడీ టీచర్ కుటుంబాన్ని పరామర్శించిన బొజ్జమ్మ

- బాధితురాలికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ
- ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులకు సూచన



**ఆలూరు మన జనప్రగతి జూలై 01:**-కర్నూలు జిల్లా పెద్ద హోతూరు గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ వేధింపులకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నేపథ్యంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాల్లా బొజ్జమ్మ బుధవారం బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా బాధితురాలితో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక నాయకుడు వీరేష్ నుంచి చాలా కాలంగా వేధింపులు ఎదుర్కొంటున్నానని బాధితురాలు బొజ్జమ్మకు వివరించినట్లు తెలిపారు.అనంతరం బొజ్జమ్మ మాట్లాడుతూ, బాధితురాలు అధైర్యపడవద్దని సూచించారు.మహిళల రక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ విషయాన్ని యువనేత నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఘటన వెనుక ఎవరున్నా సమగ్ర విచారణ జరిపించి, బాధితురాలికి న్యాయం జరిగే వరకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.మహిళలపై వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను బొజ్జమ్మ కోరారు.

## వైద్య సేవలు మరువలేనివి..

**జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా వైద్యులకు ఘన సత్కారం**



**పత్తికొండ మన జనప్రగతి జూలై 01:**-ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడే వైద్యుల సేవలు సమాజం ఎన్నటికీ మరువలేనివని సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా,సూపర్వైజర్ ప్రకాష్ పేర్కొన్నారు.జాతీయ డాక్టర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వైద్యులు డా.రాఘవనాయుడు,డా.శ్రీరామ్,డా.సుజాత మాట్లాడుతూ...వైద్యులతో పాటు ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమన్నారు.రోగుల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది,ఇతర సిబ్బంది పాల్గొని వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'సర్' ప్రక్రియకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పని చేయాలి: జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**కాకినాడ మన జనప్రగతి జూలై 01:** జిల్లాలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ, వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలతో కలిసి జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఈసీఐ ఆదేశాల ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైనదన్నారు. జిల్లాలో గత జూన్ 15 నుంచి ప్రారంభమైన ఇంటింటా ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ ప్రక్రియను జూలై 03 నాటికి వంద శాతం పూర్తి చేయాలని, అందుబాటులో లేని వారికి నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. పంపిణీ చేసిన పత్రాల సేకరణ, నాట్ ట్రేస్ అవుట్, డెత్, షిఫ్టెడ్, డూప్లికేట్, మైగ్రేషన్ ఓట్ల వివరాలు రేపటి నుంచి ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు నివేదిక సిద్ధం చేసి ఈఆర్వోకు సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో 30.81 శాతంగా ఉన్న డిజిటలైజేషన్ ప్రక్రియను జూలై 10 నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.త్వరలోనే ఈసీఐ నుంచి ఉన్నత అధికారులు, రోల్ అబ్జర్వర్, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలకు వచ్చేందుకు అవకాశం ఉన్నందున బీఎల్వో అత్యంత పారదర్శకంగా,తప్పులు లేకుండా సర్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలన్నారు.జూలై 10 తర్వాత జిల్లాలోని 1,640 పోలింగ్ కేంద్రాల పరిధిలో బీఎల్ఓలు తప్పనిసరిగా బీఎల్ఏలతో సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధుల్లో ఎవరూ నిర్లక్ష్యం వహించకూడదని,అజాగ్రత్తగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా హెచ్చరించారు.జిల్లా రెవెన్యూ అధికారి టి తిప్పే నాయక్,కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు,వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు,కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం జగన్నాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 01**:అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవ (కాన్వొకేషన్) కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ని వైఎస్ఆర్ కడప జిల్లా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగ విశ్వవిద్యాలయాల అభివృద్ధి,విద్యా రంగంలో మౌలిక వసతుల కల్పనపై వారు కాసేపు చర్చించారు. మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్సీ భూమిరెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఉన్నత స్థాయి విద్యా ఉత్సవంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారితో పాటు అనంతపురం ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు), విశ్వవిద్యాలయ అధికారులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవానికి విచ్చేసిన హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేష్.మంత్రిని కలిసి నియోజకవర్గ, విద్యా సంబంధిత అంశాలపై చర్చించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి.ఈ స్నాతకోత్సవ కార్యక్రమం విద్యార్థుల కోలాహలం, ప్రముఖుల ప్రసంగాలతో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.


## అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రులు అనగాని, సవిత



**పెనుకొండ, మన జనప్రగతి జూలై 01:-** అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర మంత్రి సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడారు.రూ.100.60 కోట్లతో అమృత్ 2.0 పథకం ద్వారా పెనుకొండలో ఇంటింటికీ తాగునీరు అందించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని, రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సవిత విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా మంత్రులు రూ.55 లక్షలతో చేపట్టనున్న రహదారి పనులకు, అమృత్ 2.0 పథకానికి భూమిపూజ చేసి, పలువురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవనశైలిలో అలవాట్లు మారాలి

**- ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన**



**పత్తికొండ మన జనప్రగతి జూలై 01:-** ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, మానసిక ప్రశాంతతను అలవర్చుకుని జీవనశైలిలో మార్పులు చేసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని రక్షిత హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ యు. రవికుమార్, మహిళా వైద్యురాలు డాక్టర్ జి. పుష్ప తెలిపారు.డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం కర్నూలు జిల్లా పత్తికొండ ఆదోని రోడ్డులోని రక్షిత హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు బీపీ, షుగర్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు, సూచనలు, మందులు అందజేశారు.మహిళా వైద్యురాలు డాక్టర్ జి. పుష్ప మహిళలకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలకు తగిన సూచనలు అందించారు. రక్షిత హాస్పిటల్‌లో 24 గంటల పాటు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

## మావిగన్‌తో వైసీపీ బంగాళాఖాతంలో కలవడం ఖాయం

- టిడిపి సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య ధ్వజం.
- జగన్ ప్రకటనపై విమర్శలు



**ఒంటిమిట్ట మన జనప్రగతి జూలై 01:-**మావిగన్ (మచిలీ పట్నంవిజయవాడ గుంటూరు) విధానంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి వెళ్తే ఆ పార్టీ భవిష్యత్తు బంగాళాఖాతంలో కలవడం ఖాయమని రాజంపేట నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. బుధవారం ఒంటిమిట్టలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో మూడు రాజధానుల అంశాన్ని మేనిఫెస్టోగా తీసుకెళ్తామని జగన్ ప్రకటించడం ఆయన అనుభవ రాహిత్యానికి నిదర్శనమన్నారు.అమరావతి కేంద్రంగా రాజధాని పనులు వేగంగా సాగుతున్నాయని, అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు జగన్ విధానాలను తిరస్కరిస్తున్నారని, ఇకనైనా వైసీపీ తన వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, మాజీ మండల అధ్యక్షుడు పామూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై మంత్రికీ ఫిర్యాదు

**- బిజెపి నేత గాలి హరిప్రసాద్**



**వేంపల్లె మన జనప్రగతి జులై 01:**-స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కీ ఫిర్యాదు చేసినట్లు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ వెల్లడించారు. బుధవారం ప్రొద్దుటూరు ప్రాంతానికి విచ్చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ని కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. ఐదు మండలాలకు కేంద్ర బిందువుగా వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రి ఉందని, ఇక్కడికి వైద్యానికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా సిబ్బంది వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అలాగే సరైన వసతులు లేవని, నిధుల కొరత కారణంగా 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయినట్లు మంత్రికీ విన్నవించారు. ఈ విషయాల పట్ల తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## • సహకార వారోత్సవాల్లో భాగంగా ఉచిత వైద్య సేవలు



**వీరబల్లి మన జనప్రగతి జూలై 01:-**సహకార వారోత్సవాల సందర్భంగా వీరబల్లి మండలం మట్లి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. జూన్ 29 నుంచి జూలై 6 వరకు నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల్లో భాగంగా మట్లి, పెద్దివీడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈ శిబిరం నిర్వహించారు.కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సోమరాపు నాగార్జునాచారి, మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు,కేడీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ ముంతాజ్,బ్యాంకు మేనేజర్ కవిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.శిబిరంలో డాక్టర్లు డా.పి.శశికుమార్ రాజు,డా.జియా ఉల్లా,డా.నంద కిరణ్ ఆధ్వర్యంలో స్థానిక రైతులు, సంఘ సభ్యులు, గ్రామస్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వైద్య సలహాలు,మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ నాగరాజ నాయుడు, రఘునాథ్, సంఘ ప్రతినిధులు ఆంజనేయులు,పెద్ద వెంకటరమణ,చెన్నారెడ్డి,రమణయ్య,మండల టీడీపీ అధ్యక్షుడు భానుగోపాల్ రాజు,టీడీపీ నాయకులు,గ్రామ పెద్దలు,పీఏసీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్.జాఫర్ వలీ,వి.ఆంజనేయులు,సంఘ సిబ్బంది,సభ్యులు,రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని రైతులు,గ్రామస్థులు కోరారు.

# అండలేని వారికి అండగా డాక్టర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

## టీడీపీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ భాష



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూలై 01:-**డాక్టర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొండంత అండగా నిలుస్తున్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ భాష అన్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాయచోటి పట్టణంలోని మార్కెట్ వీధి, వీరభద్రస్వామి దేవాలయం వీధి, నాదన్ వీధి ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీ మేరకు నెలసరి పింఛన్‌ను రూ.3,000 నుంచి రూ.4,000కు పెంచి, ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా అందజేస్తోందన్నారు.గత ప్రభుత్వంలో దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తున్నారని తెలిపారు.రాయచోటి నియోజకవర్గంలో రహదారులు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే పోలవరం, అమరావతి అభివృద్ధితో పాటు నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు.మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని కొనసాగించి 2029లో మరోసారి ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# గ్రామీణులందరికీ విబిజీ రాంజీ పనులు కల్పించాలి

## పులివెందుల డివిజన్ అభివృద్ధి అధికారి గౌతు కట్ల వెంకటసుబ్బయ్య




**వేంపల్లె మన జనప్రగతి జూలై 01:-**గ్రామాల్లో ఉన్న గ్రామీణులందరికీ విబిజి రాంజీ పనులు కల్పించాలని పులివెందుల డివిజన్ అభివృద్ధి అధికారి గౌతు కట్ల వెంకటసుబ్బయ్య కోరారు. వేంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం వి బి జి రాంజీ పనుల కల్పనపై ఏపీఓ,టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేగా పథకాన్ని ప్రభుత్వం విబిజి రాంజీ పథకంగా మార్పు చేసిందన్నారు. ఈ పథకం కింద గతంలో కూలీలకు నూరు రోజులు పని దినాలు కల్పించే వారిని దాన్ని ఇప్పుడు 125 రోజులకు పెంచిందన్నారు. అలాగే గతంలో రూ 307 కూలిస్తుండగా ఇప్పుడు ఆ మొత్తాన్ని 312 రూపాయలకు పెంచిందని ఆయన తెలియజేశారు. గ్రామాల్లో అడిగిన ప్రతి ఒక్కరికి కూలి కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. పులివెందుల నియోజకవర్గంలో 131 పంచాయతీలు ఉన్నాయని అన్ని పంచాయతీల్లో గురువారం వి బి జి రామ్ జి పనులను ప్రారంభిస్తామన్నారు. ఈ పథకం కింద ఉద్యానవన తోటల కింద అరటిని కూడా చేరిస్తే బాగుంటుందని రైతుల డిమాండ్లను బట్టి అరటి పంటను వి బి జి రాంజీ పథకం కింద చేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కులాయమ్మ, డిప్యూటీ ఎంపీడీవో కాలంగిరి రమణయ్య, వి బి జి రాంజీ పథకం ఏవో పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మంత్రి నారా లోకేష్‌లకు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి





**అనంతపురం అర్బన్ మన జనప్రగతి జులై 01:** అనంతపురం కేంద్ర విశ్వవిద్యాలయం (సెంట్రల్ యూనివర్సిటీ)ప్రథమ స్నాతకోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి,అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఘనస్వాగతం లభించింది.ప్రాంతీయ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై రాష్ట్రపతికి మరియు విద్యాశాఖ మంత్రికి పుష్పగుచ్చాలు అందించి,శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ స్థాపించిన తర్వాత జరుగుతున్న మొదటి స్నాతకోత్సవం కావడం వల్ల ఈ వేడుకకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.రాష్ట్రపతి, కేంద్ర-రాష్ట్ర మంత్రులతో పాటు పలువురు విద్యావేత్తలు, ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో కేంద్ర విశ్వవిద్యాలయ ప్రథమ స్నాతకోత్సవానికి ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేయడం ఈ ప్రాంతానికే గర్వకారణమని,అలాగే విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఫరీదా నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

## - ఇంటి పట్టాల సమస్యపై ప్రజాదర్బార్




**కడప మన జనప్రగతి జూలై 01:-**కడప నగరంలోని 15వ డివిజన్ ఫరీదా నగర్‌లో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,కడప ఎమ్మెల్యే మాధవి,టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్మును అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఫరీదా నగర్‌లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఇంటి పట్టాల సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించారు. సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కారం చూపేలా అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాధవి, శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..గతంలో నిర్లక్ష్యానికి గురైన ఇంటి పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, అర్హులైన ప్రతి కుటుంబానికి త్వరలోనే ఇంటి పట్టాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కడప ప్రజల సంక్షేమం,స్థానిక సమస్యల పరిష్కారంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, పాలకొండ చైర్మన్ రెడ్డయ్య యాదవ్, మద్దూరి సుబ్బరాయుడు, లోమడ మనోజ్ కుమార్ రెడ్డి, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పక్రియపై పలు దిశా నిర్దేశాలు.

## బిఎల్ఓలతో కలిసి ఆయా వార్డుల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి



**వేంపల్లె మన జనప్రగతి జులై 01:-**ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా విశ్రాంత తహసీల్దార్ శ్రీనివాసులు పలు దిశా నిర్దేశాలు సూచించారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిఎల్ఓ లతో కలిసి ఆయా వార్డుల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు బూత్ కమిటీ సభ్యులు కృషి చేయాలని, ఎన్యుమరేషన్ పత్రాలు పూర్తి వివరాలతో నమోదు చేసి..మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అర్హత కలిగిన ఉన్న ఓటర్ల పేర్లు చేజారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ఎస్ఐఆర్ పక్రియ పూర్తి అయ్యే వరకు బూత్ కమిటీ సభ్యులు ఓటర్లకు అందుబాటులో ఉండాలని సూచనలు చేశారు. అలాగే మ్యాపింగ్ ప్రక్రియపై బిఎల్ఓ లకు బూత్ కమిటీ సభ్యులు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైసిపి కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, నాయకులు రామచంద్రారెడ్డి తదితర బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీయోను పురంలో 24 గంటల్లోనే తీరిన కరెంట్ కష్టాలు

## - రంగంలోకి దిగి పనులు చేయించిన తూగుట్ల మధు





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 01:** పులివెందుల పట్టణంలోని స్థానిక సీయోనుపురం ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న కాలనీలో దాదాపు గత 50 సంవత్సరాలుగా ఎక్కడో దూరంగా ఉన్న పోల్ల ద్వారా విద్యుత్ సర్వీస్ లైన్లో తీసుకొని గాలివాన వచ్చినప్పుడల్లా విద్యుత్తు వైర్లు తెగిపోవడంతో ఎంతో సుమారు 50 కుటుంబాల ఎదుర్కొంటున్న సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. కాలనీవాసులు తమ సమస్యను టీడీపీ నేత,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుక వెళ్లడంతో ఆయన వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి మెయిన్ విద్యుత్ లైన్ వేయించి,స్వయంగా దగ్గరుండి పనులను పూర్తి చేయించి విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా తమ ప్రాంతంలో రోడ్లు, మంచినీటి సరఫరా,విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు.ఎన్నో ప్రభుత్వాలు మారినా,పలువురు నాయకులు హామీలు ఇచ్చినా తమ సమస్యను ఎవరూ పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యను మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన కేవలం 24 గంటల్లోనే విద్యుత్ సౌకర్యం కల్పించారని,ఇందుకు కాలనీ ప్రజల తరపున ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు టిడిపి తెలుగు తమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ మ్యాన్లే ప్రజా సమీప బంధువులు

## - మాజీ పార్లమెంట్ సభ్యులు తులసి రెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి జూలై 01:-**పోస్ట్ మెన్ లే ప్రజా సమీప బంధువులని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. వేంపల్లిలో బుధవారం కాంగ్రెస్ నేతలు జాతీయ తపాలా ఉద్యోగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంపల్లి తపాలా సిబ్బంది కుంభగిరి రామమూర్తి, దేవలం అశోక్ లను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ సమాజంలో లంచం లేని ఏకైక డిపార్ట్మెంట్ పోస్టల్ డిపార్ట్మెంట్ అన్నారు.ఎండనక,వాననక,ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయక పోస్టల్ సిబ్బంది పని చేస్తారని వారి సేవలను గుర్తించి కృతజ్ఞతలు చెప్పడం సమాజ కర్తవ్యం అని పేర్కొన్నారు. వారి సేవలు వెలకట్టలేనివని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి శ్రీమతి నర్రెడ్డి అలివేలమ్మ, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం,పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, బద్రీనాథ్, నాని తదితరులు పాల్గొన్నారు.

# బెస్తవారిపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో పరిమిత సీట్లు

## - అర్హులైన విద్యార్థులకు అవకాశం: ప్రిన్సిపల్ నరసింహులు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 01:**పులివెందుల మండలం బెస్తవారిపల్లి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పరిమిత సంఖ్యలో సీట్లు అందుబాటులో ఉన్నట్లు ప్రిన్సిపల్ సి.నరసింహులు తెలిపారు.ఖాళీగా ఉన్న సీట్లను అర్హులైన విద్యార్థులతో భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఐదవ తరగతిలో ఎస్సీ విద్యార్థులకు 28,ఎస్టీ విద్యార్థులకు 2 సీట్లు,ఆరవ తరగతిలో ఎస్సీ విద్యార్థులకు 10 సీట్లు,తొమ్మిదవ తరగతిలో ఎస్సీ విద్యార్థులకు 5, ఎస్టీ విద్యార్థులకు 2 సీట్లు, పదవ తరగతిలో ఎస్సీ విద్యార్థులకు 6, ఎస్టీ విద్యార్థులకు 3 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.కళాశాల మొదటి సంవత్సరంలో గణిత శాస్త్ర విభాగంలో ఎస్సీ విద్యార్థులకు కొన్ని సీట్లు,ఎస్టీ విద్యార్థులకు 2 సీట్లు,జీవశాస్త్ర విభాగంలో ఎస్సీ విద్యార్థులకు,బీసీ విద్యార్థులకు సీట్లు అందుబాటులో ఉన్నట్లు వివరించారు.సీట్లు కోరుకునే విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని కోరారు.మరిన్ని వివరాలకు 9704550134 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ ఎంసెట్లో మైదుకూరు విద్యార్థి త్రిలోక్ రాయల్‌కు 3,915వ ర్యాంక్



**మైదుకూరు మన జనప్రగతి జులై 01:-**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఈఏపీసెట్ ఫలితాలలో వైఎస్సార్ కడప జిల్లా, మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని సాయి నాథపురానికి చెందిన బొమ్మిశెట్టి త్రిలోక్ రాయల్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంజనీరింగ్ విభాగంలో ఆయన 3,915వ ర్యాంక్ సాధించి పట్టుదలను చాటు కున్నారు.త్రిలోక్ రాయల్ తండ్రి బొమ్మిశెట్టి మోహన్ ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ కాగా,తల్లి లక్ష్మీ రమణమ్మ గృహిణి.ఈ సందర్భంగా త్రిలోక్ రాయల్ మాట్లాడుతూ..ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ఎంసెట్ ప్రశ్నపత్రం అత్యంత కఠినంగా వచ్చినప్పటికీ, క్రమశిక్షణతో కూడిన పట్టుదలతో చదివి మంచి ర్యాంక్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.గతంలో తాను ఇంటర్మీడియట్ ఫలితాలలో 981 మార్కులు, పదవ తరగతిలో 561 మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో ఒక మంచి ఇంజనీర్‌గా ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి తన వంతు సేవ చేయడమే తన ప్రధాన ధ్యేయమని త్రిలోక్ రాయల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీ లక్ష్యంగా ప్రజలందరూ సహకరించాలి: ఎంపీడీఓ బి.కిరణ్ మోహన్ రావు




**చెన్నూరు మన జనప్రగతి జులై 01:**-చెన్నూరు మండల పరిధిలోని బయనపల్లి స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఈ రోజు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం జూలై 1 గ్రామసభను గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్,ఎంపీడీవో బి.కిరణ్ మోహన్ రావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామసభ గ్రామస్థాయిలో ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన వేదిక అని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యలు, గ్రామ అవసరాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు.అలాగే బయనపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, బాటిళ్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, వాటికి బదులుగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు, కాగితపు సంచులు, స్టీల్ మరియు గాజు పాత్రలు వంటి పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు.గ్రామంలోని దుకాణదారులు ప్లాస్టిక్ సంచులు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని,ఇంటింటా చెత్తను తడిపొడి వ్యర్థాలుగా వేరు చేసి అందించాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించి రీసైక్లింగ్‌కు పంపే విధంగా గ్రామస్థులు సహకరించాలని కోరారు.పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రమైన గ్రామ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.గ్రామసభలో గ్రామాభివృద్ధి,పారిశుధ్యం,తాగునీరు,ఆరోగ్యం,విద్య,ఉపాధి హామీ,సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించి ప్రజల నుంచి వినతులు,సూచనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.

## తాగునీటి సమస్యపై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తక్షణ స్పందన

**8 లక్షల నిధులతో నూతన బోరు,కొత్త పైపులైన్లు**

**కృతజ్ఞతలు తెలిపిన రెండు గ్రామాల ప్రజలు**

**వేంపల్లె మన జనప్రగతి జూన్ 01:**-గుక్కెడు తాగునీరు లేక దాహంతో అలమటిస్తున్నవేంపల్లి మండలం లోని మారుమూల గ్రామాలైన నేలవరం తండా, న్యూ బోల్లగొంది చెరువు గ్రామాల ప్రజల తాగునీటి సమస్యపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తక్షణం స్పందించారు స్థానిక జడ్పిటిసి సభ్యుడు మాచిరెడ్డి రవి కుమార్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ఎంపీ గ్రాంటు, మండల పరిషత్తు గ్రాంట్ నిధుల కింద 8 లక్షలతో సదరు రెండు గ్రామాల పరిధిలో కొత్త బోరు, పైప్ లైన్లు ఏర్పాటు చేయడంతో ఆ గ్రామాల ప్రజల తాగునీటి సమస్యకు శుభం కార్డు పడింది. నేల వంతాండా, న్యూ బోల్ల గొంది చెరువు గ్రామాల్లో 200 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ప్రస్తుతం ఆ గ్రామాల్లో ఉన్న బోర్లలో భూగర్భ జలమట్టం అడుగంటి బోర్లు ఎండిపోయాయి. దీంతో ఆ గ్రామాల ప్రజలు గుక్కెడు నీటికి కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గడచిన రెండు వారాలుగా వారు తీవ్ర తాగునీటి సమస్యతో అల్లాడిపోతున్నారు.దీంతో సదరు



గ్రామాల ప్రజలు టీ. వేలమవారి పల్లె ఎంపీటీసీ సభ్యుడు రుద్ర శంకర్ రెడ్డి ని కలిసి తమ తాగునీటి సమస్యను విన్నవించారు. అలాగే వారు ఇటీవల నేరుగా వేంపల్లికి వచ్చి జడ్పిటిసి రవికుమార్రెడ్డిని కలిశారు. తాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఆయన ఈ విషయమై కడప



ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తో మాట్లాడి సదరు గ్రామాల ప్రజల తాగునీటి ఎద్దడి నివారణకు నిధులు ఇవ్వాల్సిందిగా కోరారు. దీంతో ఎంపీ తన గ్రాంట్ నిధుల కింద రూ 4 లక్షలు ఇవ్వగా,మండల పరిషత్ గ్రాండ్ కింద జెడ్పిటిసి రవి అదనంగా 4లక్షలు కేటాయించారు. దీంతో ఎంపీటీసీ శంకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దివ్య నేతృత్వంలో న్యూ బోల్ల గొంది చెరువు వద్ద బోరు వేసి , పైప్ లైన్లు ఏర్పాటు చేయడంతో ఆ రెండు గ్రామాల వాసుల తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమైంది. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఎంపీ అవినాష్ రెడ్డి జెడ్పిటిసి రవి ఎంపీటీసీ శంకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామాల తాగునీటి సమస్య పరిష్కారంపై వీరి స్పందన మరువలేనిదని గ్రామస్తులు పేర్కొన్నారు.

## మంగంపేటలో సీఎం చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం.

**విబీ జీ రాంజీ పథకం**

**ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు**

**అధికార యంత్రాంగం అప్రమత్తం**

**రైల్వేకోడూరు మన జనప్రగతి జులై 01:**-తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కవారిపల్లె పంచాయతీ పరిధిలోని మంగంపేటలో జూలై 2న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విబీ జీ రాంజీ పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో సభా ప్రాంగణం సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో అధికారులు అన్ని ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేస్తున్నారు.కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు సభా ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, వైద్య



శిబిరాలు, పారిశుధ్యం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, తాత్కాలిక మరుగుదొడ్లు, నీడ కోసం షామియానాలు తదితర సౌకర్యాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, ప్రధాన రహదారులు, వాహన పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర సేవలకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచారు.సభా వేదికను ఆకర్షణీయంగా అలంకరిస్తుండగా, ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రతి



ఒక్కరూ వీక్షించేలా భారీ ఎల్ఈడి స్క్రీన్లు, ఆధునిక సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నారు. సభకు వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా కూర్చునే ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.ఈ సందర్భంగా కుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లాలో అభివృద్ధికి దోహదపడే పలు అంశాలపై ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.మంగంపేటలో ముఖ్యమంత్రి పర్యటనపై స్థానిక ప్రజల్లో, పార్టీ శ్రేణుల్లో విశేష ఉత్సాహం నెలకొంది. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు తరలివచ్చే అవకాశం ఉండటంతో మొత్తం ప్రాంతం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## నూతన పింఛన్ పంపిణీ: మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.డి షఫీ నాయక్



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ రాయచోటి మన జనప్రగతి జూన్ 01:**- లక్కిరెడ్డిపల్లి మండలం లోభర్త చనిపోయిన మహిళకు నెల రోజులకే పింఛన్ మంజూరు సహాయ సహకారాలు అందించి ఒకటవ తారీఖున పెన్షన్ డబ్బులు ఇంటికి పంపిణీ కార్యక్రమం మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వ ప్రజా సంక్షేమంలో 6 గ్యారెంటీలో పేదవాడు పెన్షన్ అతి పెద్ద గ్యారెంటీ చెప్పిన వెంటనే 4000 రూపాయలు పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదవాడి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇంటి దగ్గరకే ప్రతి నెల పండగ వాతావరణం పింఛన్లు పంపిణీ కార్యక్రమం మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్ రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో భర్త చనిపోయిన నెలకే వితంతు పింఛను మంజూరు చేసిన ప్రజా నాయకుడు రాంప్రసాద్ రెడ్డి ప్రతి నెల కొత్త,కార్యక్రమం చేయడం ప్రజలలో నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం పెంచుతుందని తెలియజేశారు. నూతన పింఛన్లు తీసుకున్న వాళ్ల వివరాలు షేక్ రసీదా బేగం భర్త మహమ్మద్ భాష , గంపాల నాగమ్మ, భర్త గంపాల రమణయ్య, పటాన్ మహబూబ్ నిషా, భర్త పటాన్ అల్లా ప్రకాష్, రాయచోటి నియోజకవర్గంలో రాంప్రసాద్ రెడ్డి ఆదరణ చూసి వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని షఫీ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 11న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్.

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 01:**-ఉమ్మడి జిల్లాల స్థాయిలో స్థానిక జిల్లా న్యాయ సేవా సదన్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల పోలీస్ అధికారులతో మరియు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ లతో, ఎక్సైజ్ అధికారులతో జాతీయ లోక్ అదాలత్ పై బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతు కోర్టులలో పెండింగ్ ఉన్న రాజి కాదగిన క్రిమినల్ కేసులను, ఎక్సైజ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని




అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను జులై 11 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎక్సైజ్ కోర్టు మేజిస్ట్రేట్ అనిల్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ, మొబైల్ కోర్ట్ మేజిస్ట్రేట్ అనూష, ఒకటవ అదనపు మేజిస్ట్రేట్ అపర్ణ, ఉమ్మడి జిల్లాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్లు, కర్నూలు అడిషనల్ ఎస్పి హుస్సేన్ పీరా, నంద్యాల అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, ఉమ్మడి జిల్లాల సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవా హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించాలి

- **వైఎస్ఆర్టీప జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి**
- **ఉపాధ్యాయ అంశాలపై ఆర్జేడి కీ వినతిపత్రం**



**వేంపల్లె మన జనప్రగతి జులై 01:**-రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం స్థానిక కేడర్ల పునర్వ్యస్థికరణకు,ఉపాధ్యాయుల సేవా హక్కులు, ప్రయోజనాలకు సంబంధించి సమగ్ర రక్షణ కల్పించాలని వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్(వైఎస్ఆర్టీఏ) జిల్లా అధ్యక్షుడు ఎస్.అమర్నాథ్ రెడ్డి విన్నవించారు. బుధవారం కడపలోని ఆర్జేడి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్జేడి అధికారి శ్యాముల్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలు, మునుపటి సర్వీస్ ప్రయోజనాలకు భంగం కలగకుండా ఆర్టికల్ 14, 16 ప్రకారం సమాన అవకాశాలు కల్పించాలని, ఉపాధ్యాయుల యొక్క సమగ్ర మార్గదర్శకాలను అనుసరించి సీనియర్ ఉపాధ్యాయులు పదోన్నతులు నష్టపోకుండా, ఆలస్యం కాకుండా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జిల్లా మార్పు పొందే వారికి అడ్ హక్ ప్రాతిపదికన స్థానాలు కేటాయించి, రీఆర్గనైజేషన్ ప్రక్రియ పూర్తైన వెంటనే బదిలీలు నిర్వహించాలన్నారు. స్పోజ్ కెటగిరిలో బదిలయ్యే ఉపాధ్యాయులకు సర్వీస్ రక్షణ కల్పించాలని విన్నవించారు. స్థానిక హోదాను యధావిధిగా కొనసాగించి, పరిపాలన మార్పు వల్ల ఎవరు కూడా స్థానిక హోదాను కోల్పోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియను వాయిదా వేసి, స్థానిక కేడర్ పునర్వ్యస్థికరణ తర్వాత బదిలీలు చేపట్టిన అనంతరం అవసరమైతే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలన్నారు. భార్య భర్తలు, దీర్ఘ, తీవ్రమైన వ్యాధిగ్రస్తులు, దివ్యాంగులు, పదవి విరమణకు సమీపంలో ఉన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని ఆర్జేడికీ విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భీదాన్ చంద్ర రాయ్ జయంతిని జాతీయ డాక్టర్స్ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి**

**కర్నూలు జిల్లా బ్యూరో మన జనప్రగతి జూలై 01:**-ప్రముఖ వైద్యుడు,స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ భీదాన్ చంద్ర రాయ్ జయంతిని జాతీయ డాక్టర్స్ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు బుధవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని డీఈఐసీ సెంటర్‌లో జాతీయ డాక్టర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వైద్యుల సేవలు,అంకితభావం, త్యాగాలను గుర్తించి వారికి కృతజ్ఞతలు




తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి డీఈఐసీ కేంద్రం ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను కేంద్రానికి తీసుకువస్తే నిపుణులైన వైద్యులు పరీక్షించి అవసరమైన చికిత్సలు అందిస్తారని చెప్పారు. ప్రజల ప్రాణాలను కాపాడడంలో వైద్యుల సేవలు అమూల్యమైనవని కొనియాడిన ఆమె, లయన్స్ క్లబ్ ఆఫ్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ న సహకారంతో వైద్యులు, వైద్య సిబ్బందిని శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ సభ్యుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, డీఈఐసీ సెంటర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహేశ్వర ప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్ ఇర్ఫాన్, డాక్టర్లు సృజన, కీర్తన, లక్ష్మిరెడ్డి, వైద్య సిబ్బంది, ప్యానెల్ న్యాయవాదులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174